నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
29 మార్చి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# పెళ్లి ఇంట విషాదం



**పెళ్లి బృందం ప్రయాణిస్తున్న కారు బోల్తా**

**తూర్పునాయుడుపాలెం సమీపంలో రోడ్డు ప్రమాదం**

**ముగ్గురు మహిళలు అక్కడిక్కడే మృత్యువాత**

**మరో ముగ్గురికి తీవ్ర గాయాలు, రిమ్స్‌కు తరలింపు**

**డ్రైవర్ నిద్రమత్తు, అతివేగం ప్రమాదానికి కారణం**

టంగుటూరు, మేజర్‌న్యూస్: డ్రైవర్ నిద్రమత్తు ఓ పెళ్లి ఇంట విషాదాన్ని నింపింది. అప్పటి వరకు పెళ్లి వేడుకలో ఎంతో సంతోషంగా గడిపిన ఆ కుటుంబ సభ్యులు రెప్పపాటుతో అనంతలోకాల్లో కలిసిపోయారు. గురువారం తెల్లవారు జామున తూర్పునాయుడుపాలెం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు మృత్యువాత పడ్డారు. మరో ముగ్గురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నెల్లూరు జిల్లా కందుకూరు సమీపంలోని గుర్రంవారి పాలెంకు చెందిన పెళ్లి బృందం భద్రాచలం జిల్లా పాల్వంచలో బుధవారం రాత్రి జరిగిన వివాహానికి పెళ్లి కుమార్తెతో కలిసి వెళ్లారు. పెళ్లి కుమారుని గ్రామమైన పాల్వంచలో వివాహం తర్వాత రాత్రి 12.30 గంటల సమయంలో బయలుదేరారు. కందుకూరులోని గుర్రంవారి పాలెం పెళ్లి కుమార్తె గృహానికి బంధువులు బస్సులో, ముందు కారులో పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు బయలుదేరారు. ప్రమాదానికి గురైన కారులో ఆరుగురు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. కారు ముందు సీట్లో రాయిని వేణు, తలపనేని వినోద్, మూడేళ్ల తలపనేని రామ్ ఉండగా, వెనక సీట్లో రాయిని అరుణ, తలపునేని దివ్య, గుల్లపల్లి శ్రావణిలు ఉన్నారు. ప్రయాణిస్తున్న వీరంతా కందుకూరు గుర్రంవారి పాలమునకు చెందినవారే. పాల్వంచ నుండి బయలుదేరిన కారు అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు కారణంగా నాయుడుపాలెం, బాపూజీకాలనీ మధ్యకు రాగానే డివైడర్‌ను ఢీకొని పొలంలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఘటన స్థలంలోనే పెళ్లి కుమార్తె తల్లి

మిగతా 3లో





# వైకాపా వస్తే రాష్ట్రంలో దినదినగండమే

## కారంచేడు నుంచే విజయభేరి మోగిద్దాం

## రాష్ట్రంలో తెదేపా ఘన విజయం: ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించబోతుంది, కారంచేడు పసుపు జెండాకు కంచుకోటగా ఉందని, రానున్న ఎన్నికల్లో కారంచేడు నుంచే విజయభేరి మోగిద్దామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కారంచేడు నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రజలకు మంచి చేయాలని లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.ప్రజల కోసం ఏ పని చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. నాయకులందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించబోతుందన్నారు .నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూస్తుంటే మన విజయం కూడా ఖాయమైందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఏపీ ప్రజలు చాలా కష్టాలు పడ్డారని, అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. మన యువత భవితకు కావాల్సిన నమ్మకం. భరోసాని ఈ జగన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేడన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పులు పాలు చేశాడని, ఒకటో తారీఖు నాటికి ఎవరికీ జీతాలు అందడం లేదని గుర్తు చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందిస్తామన్నారు. పింఛనుదారులకు ప్రతినెలా నెల ఒకటో తారీఖు నాటికి పెన్షన్ అందించే సత్తా ముందుచూపు చంద్రబాబుకే సాధ్యమన్నారు. టీడీపీ, బీజేపీ, జేఎస్పీ చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని రాష్ట్ర ప్రయోజనాలకు మాత్రమే అన్నారు.దివాళా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే

మిగతా 3లో



# సమన్వయంతో పనిచేద్దాం

## దామచర్ల గెలుపు కోసం కృషి చేద్దాం

## టిడిపి, బిజెపి, జనసేన, సమన్వయ కమిటీ సమావేశంలో నేతలు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమన్వయంతో పని చేస్తూ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ గెలుపునకు కృషి చేద్దామని టిడిపి, బిజెపి, జనసేన నేతలు పిలుపునిచ్చారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అధ్యక్షతన బిజెపి, టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్లను క్యాడర్‌ను పరిచయం చేశారు. అనంతరం ఈ సందర్భంగా

మిగతా 3లో



12 లో...

## దామచర్ల కుటుంబ ప్రచారానికి విశేష ప్రజాస్పందన

గుండాయిపాలెంలో 'నారీ కోసం నాగసత్యలతకు బ్రహ్మరథం

కుమార్తెలతో కలసి ఇంటింటికి విస్తృత ప్రచారం

## ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం

ఏప్రిల్ 22లోగా రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి

ఉన్నతాధికారుల ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్



3 లో...

# దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: దివ్యాంగులు,వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సదుపాయాలు కల్పించే అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు.14,525 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, 85 సంవత్సరాలు దాటిన వృద్ధ ఓటర్లు 8,633 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపి ంగ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అన్ని నియోజకవర్గాలలో ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాల వారీగా వీల్ చైర్స్ ఏర్పాటుపై ఆర్ ఓ ల నుంచి నివేదిక తెప్పించుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, వృద్ధుల కొరకు తప్పనిసరిగా ర్యాంప్‌లు ఏర్పాటు చేసి ఎన్నికల సమయంలో దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాం గులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులు, వృద్ధ ఓటర్లు సులభతరంగా ఓటు వేసేలా స్నేహపూర్వక వాతావరణం కల్పించాల్సిన ప్రాథమిక బాధ్యత అధికారులపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా చెప్పారు. వృద్ధులు, దివ్యాంగుల కొరకు హోమ్ ఓటింగ్ విధానాన్ని ఎన్నికల కమిషన్ నూతనంగా ప్రవేశపెట్టిందన్నారు. సక్ష్యం యాప్ లో వృద్ధులు, దివ్యాంగులు తమ పేర్లు ముందస్తుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. హోమ్ ఓటింగ్ విధానంపై ఆరు నియోజకవర్గాలలో అధికారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే సదరు ఓటర్లు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, పిడబ్ల్యూడి ఓటర్ల నోడల్ అధికారి గుణశీల, డీఈవో నారాయణరావు, డిఆర్డిఏ పిడి వై.పిచ్చిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుత్ర పద్మశ్రీ డా. పుట్టపర్తి నారాయణ చార్యులు జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ప్రారంభించారు అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ మాట్లాడుతూ నారాయణ చార్యులు తన 12వ యేటనే ఒక కవిత్వాన్ని అనువదించారు ఈయన ఒక ఎగ్జామ్ కి వెళ్ళినప్పుడు ఈయన రాసిన కవిత్వమే ఆ పరీక్ష పేపర్లో రావటం జరిగినది ఇలాంటి సాహితీవేత్తను మనం స్మరించుకో వట ం ఎంతో ఆనందదాయకం విద్యార్థులు ఇటువంటి కవిమూర్తులను గుర్తించి వారి నడవడికలలో నడవాలని, చదువే కాకుండా ఎగస్ట్రా కరికులం నేర్చుకుని ఉన్నత పదవులు ఆశించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రవిబాబు డాక్టర్ బి జాన్ వెస్లీ డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి డాక్టర్ జి వీరప్రసాద్ డాక్టర్ కృపావతి డాక్టర్ లావణ్య డాక్టర్ ఎన్ అశోక్ కుమార్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పలు వివాహాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలో గురువారం పలు వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్. మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర్ రత్న ప్రసాద్ కుమారుడు నరసింహారావు వెడ్స్ హరిత దేవి వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా ఉ చావారిపాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వరావు వెడ్స్ దివ్యాల కువివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడ పాటి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాత ఏడుకొండలు, నిజాంపట్నం జెడ్పిటిసి నర్రా సుబ్బయ్య, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కు మార్ స్వామి, కేసాని రామకృష్ణ గౌడ్, పిట్టు శ్రీనివాస రెడ్డి, లుక్కా గుడారంకయ్య, నాగుల పున్నారావు, నాగు ల నరేంద్ర, వీరంకి వెంకట శివ, పేరం శంకర బాబు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి: తహసిల్దార్ బ్రహ్మయ్య



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: అధికారులు, బి ఎల్ వోలు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని మండల తాసిల్దార్ ఆర్. బ్రహ్మయ్య అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ జరిగే కేంద్రాల్లో ఆయా పంచాయతీల్లో బిఎల్వోలు కరెంటు వాటర్ సక్రమంగా ఉన్నాయో లేదో తెలుసుకోవాలన్నారు. మండలంలో అన్ని పంచాయతీల్లో ఎక్కడ కూడా రాజకీయ నాయకులు సంబంధించిన ఫ్లెక్సీలు ఉండరాదు అన్నారు. 85 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంటి వద్ద నుండే ఓటు వేసుకునే సౌకర్యం కల్పించామన్నారు. సివిజియల్ యాప్ ద్వారా ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు డబ్బులు పంచుతున్నట్లయితే ఈ యాప్ ద్వారా తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అద్దంకి శ్రీనివాస్ మూర్తి ఏ ఎల్ టి యం గుర్రం మురళి ఆర్ ఐ మౌనిక బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి వలసలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదపులివర్రు గ్రామ పంచాయితీ శివారు కోళ్లపాలెం గ్రామం నుండి మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలితా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు వైసిపి లోనికి చేరారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కోలాటి నాంచారయ్య,మరియు వీరికి సంబందించిన10 టీడీపీ కుటుంబాల వారు మరియు. భట్టిప్రోలు మండల బి.జె.పి మాజీ మండల కన్వీనర్ మాజేటి శివయ్య మరియు వీరికి సంబందించిన 3 బి.జె.పి.కుటుంబాల వారు గురువారం కూచిపూడి లోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం లో వేమూరు వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జి, నియోజకవర్గ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సమక్షం లో వైఎస్ఆర్ సీపీ లో చేరడం జరిగింది.అశోక్ బాబు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పేదల కోసం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై మరలా జగన్ మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రి గా చేసుకోవడం కోసం మరియు వేమూరు వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి అయిన అశోక్ బాబును అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవడం కోసం మా వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పడం జరిగిందన్నారు.దీనిపై అశోక్ బాబు స్పందిస్తూ జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షాన యుద్ధం చేస్తున్నారని మనం అంతా రాబోవు ఎన్నికల్లో ఆయనకి అండగా వుండాలని, మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వైఎస్ఆర్ పార్టీ అండగా ఉంటుందని చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్య క్రమంలో మండల వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చియ్య శాస్త్రి,సూరేపల్లి పిఏసిఎస్ చైర్ పర్సన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు (చినబుజ్జి),వేల్పూరి బాలసుబ్రమణ్యం (చిన్నారి)పలువురు మండల నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు బాపట్ల పట్టణం లోని రైల్ పేట లో కోట వారి వీధి లో 262వ శాఖను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన బ్యాంక్ చైర్మన్ టి.కామేశ్వరరావు ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ పరిస్థితులకు అతీతంగా సమాజంలో అన్నివర్గాల కష్టమర్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేందుకు డిపాజిట్లపై అత్యధికంగా 8.60% వడ్డీ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ అందిస్తుందని తెలిపారు. విదేశాలలో ఉన్నత చదువుల కోసం బ్యాంకు గడిచిన 2 సంవత్సరాలలో 550 మంది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు 70 కోట్ల రుపాయల మేరకు విద్యా రుణాలను అందించినదని చెప్పారు. అంతేకాకుండ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం తీసుకు వచ్చిన పథకాలను అమలు చేయటంలో బ్యాంక్ నిర్విరామ కృషి చేస్తుందని వివరించారు. ఖాతాదారుల అవసరాలకు తగ్గట్టుగా లోన్ సదుపాయాలు అందుబాటులోకి తెస్తూ ఉండడం వల్ల ఎనిమిది జిల్లాల్లో 27 లక్షల మంది ఖాతాదారుల అభిమానంతో బ్యాంకు 22వేల కోట్ల రూపాయల వ్యాపారం సాధించిందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, బ్యాంకు గుంటూరు రీజినల్ మేనేజర్ పీ.వీరారెడ్డి, బ్యాంకు ప్లానింగ్ మేనేజర్ కె.ఆంజనేయులు, బ్రాంచ్ మేనేజర్ కృష్ణ చతన్య, బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో పుట్టపర్తి జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శివతాండవ కావ్యం సృష్టికర్త, తెలుగు సాహితీకారులలో అగ్రగణ్యుడు, బహుబాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎల్ ఏడుకొండలు కొనియాడారు. కళాశాలలో పుట్టపర్తి నారాయణాచార్యులు 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పుట్టపర్తి నారాయణాచార్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్ ఏడుకొండలు మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు అనేక భాషల్లో పండితులు. అతను విద్వాన్ పరీక్షలు వ్రాసేటప్పుడు తాను చిన్నతనంలో వ్రాసిన పెనుగొండ లక్ష్మి అనే కావ్యాన్నే చదివి పరీక్ష వ్రాయవలసి రావడం ఒక కమనీయ ఘట్టం. చమత్కార మేమిటంటే ఆ పరీక్షలో అతను ఉత్తీర్ణుడు కాలేక పోయా డు, దానికి కారణం రెండు మార్కుల ప్రశ్నను ముందుగా మొదలుపెట్టి ఆ ఒక్క సమాధానమే 40 పేజీలు వ్రాస్తూ ఉండిపోవడంతో సమయం అయిపోవడం. తెలుగులో అతను వ్రాసిన శివతాండవం అతనుకు ఎనలేని కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టింది. హృషీకేశ్ లో అతను పాండిత్యాన్ని పరీక్షించిన శివానంద సరస్వతి అతనుకు సరస్వతీపుత్ర బిరుదు నిచ్చారు. భారత ప్రభుత్వం అతనుకు పద్మశ్రీ పురస్కారాన్ని చ్చింది. నారా యణాచార్యులు అహంభావిగా కనిపించే ఆత్మాభిమాని అని, ఆత్మాభిమానం గురించి విద్యార్థిని విద్యార్థులు పుట్టపర్తి నారాయణాచార్యులుని ఆదర్శంగా తీసుకోవాలని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎల్. ఏడుకొండలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఓ ఎస్ ఎ డాక్టర్ ఇ గౌతమి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర టీచింగ్ %డ% నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు, టైమ్ స్కేల్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాంభట్ల వారి పాలెం పంచాయతీ పగడం వారి పాలెం గ్రామంలో పిట్టు వారి ఇలవేల్పు శ్రీ సముద్రాల అంకమ్మ తల్లి మూడవ వార్షికోత్సవంలో గురువారం రేపల్లె శాస నసభ్యులు అనగాని సత్య ప్రసాద్ పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య దర్శి గూడపాటి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాత ఏడుకొండలు, నిజాంపట్నం జెడ్పిటిసి నర్రా సుబ్బయ్య, రేపల్లె పొలిటికల్ మేనే జర్ పి. కుమార్ స్వామి, కేసాని రామ కృష్ణ గౌడ్, పిట్టు శ్రీనివాసరెడ్డి, అక్కల రామసుబ్బారెడ్డి, లుక్కా గుడా రంగయ్య, నాగుల పున్నారావు, నాగుల నరేంద్ర, పేరం శంకర్ బాబు, వీరంకి వెంకట శివ, ఆలమోలు చిరంజీవి రెడ్డి, అలుమోలు దుర్గారెడ్డి పాల్గొన్నారు.

## యాదవ్‌కు నివాళులర్పించిన తెదేపా, బీజేపీ, జనసేన నేతలు





కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం బుద్దాం గ్రామానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బి ఎస్ ఆర్ యాదవ్ అనారోగ్యంతో మృతిచెం దారు. ఆయన భౌతికకాయానికి తెలుగు దేశం, జన సేన ,బీజేపీ నాయకులు జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, కళ్లెం హరినాథరెడ్డి ,నామన శిమన్నారాయన, నక్కల వెంకటస్వామి ,అంగిరేకుల వరప్రసాద్ యాదవ్,పరసా కోటేశ్వరరావు ,బట్టు ప్రవీణ్ ,షేక్ కరిముల్లా తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు.



## తెదేపాలోకి మార్టూరు వైసిపి సీనియర్ నేత కొనకంచి

### తెలుగుదేశంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి: ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది. తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరేందుకు వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. తాజాగా గురువారం మార్టూరుకు చెందిన వైసిపి సీనియర్ నేత కొనకంచి మురళి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు మార్టూరు తూర్పు బజారుకు చెందిన వైసీపీ నేతలు రొంపిచర్ల గోపు వెంకట్రావు, సత్తెనపల్లి పరుశురాం, తానికొండ గంగయ్య, కొల్లా బ్రహ్మం, తొండెపు శ్రీను, కొనకంచి సాంబయ్య, పొట్రు శ్రీనులు తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే విజయనగర్ కాలనీకి చెందిన కొమ్మెర వెంకట్రావు, కొమ్మెర అంకంరావు, కొమ్మెర ప్రభాస్ లకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశంపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ వైసిపి చేసిన అరాచకాలు దౌర్జన్యాలు దుర్మార్గాలు నచ్చక అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతో సాధ్యమని తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి ఖాళీ అవుతుందన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## వైకాపా వస్తే రాష్ట్రంలో దినదినగండమే

**మొదటి పేజీ తరువాయి** లక్ష్యంతో మూడు పార్టీలు జత కట్టాయని వివరించారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఇప్పటి వరకు ఏడు సార్లు కరెంట్ చార్జీలు పెంచారని,మన కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీల పెంపు ఉండదని హామీ ఇస్తున్నామన్నారు. పేదవాడి కడుపు నింపి అన్నా క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తరువాత తెరుస్తామని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తామని చెప్పారు. గంజా ఆయి, డ్రగ్స్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టి బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. ఎన్నో సాగు, తాగు నీటి ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించిందన్నారు. ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ, విభజన తర్వాత 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని,ఐదేళ్లలో టీడీపీ సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. నీటి లభ్యత ఉంటేనే ఏప్రాంతంలో అయిన పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు. తల్లికి వందనం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15 వేల ఇస్తామన్నారు. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ. 20వేలు అందజేస్తామని చెప్పారు.దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని, 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా ఉంటుందన్నారు. బీసీ వర్గాలకు 50 ఏళ్ల నుంచి పింఛన్ అందజేస్తామని పేర్కొన్నారు. మహిళలకు 'కలలకు' రెక్కలు పథకం కింద వడ్డీలేని రుణాలు అందజేసి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తామని తెలిపారు. వైఎస్ఆర్సీపీకి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## 30న జరిగే నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి

### - సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, లోక్‌సత్తా పార్టీల నాయకులు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ స్ఫూర్తికి తిరోదకాలిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన సిఏఏను అమలు కానికుండా ప్రతి ఒక్కరు అడ్డుకునేందుకు ముందుకు రావాలని, సిఏఏ అమలను నిరసిస్తూ ఈనెల 30వ తేదీన ఒంగోలు నగరంలో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్‌పార్టీ, లోక్‌సత్తా నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, పిసిసి ప్రధాన కార్యదర్శి షేక్ సైదా, లోక్‌సత్తా నాయకులు ఎస్.కె రఫీ మాట్లాడారు. ఈ ప్రజా ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయకార్యదర్శి, మాజీరాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సయ్యద్ అజీత్ పాషా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హాజరవుతారని పేర్కొన్నారు.

## ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం

### - ఏప్రిల్ 22లోగా రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి
### - ఉన్నతాధికారుల ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలనుకునే వారు ఏప్రిల్ 22వ తేదీ లోగా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. అత్యవసర సర్వీసులలో ఉండే 33 శాఖల ఉద్యోగులకు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిన నేపథ్యంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో గురువారం కలెక్టరేట్లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున అత్యవసర సేవలు నిర్వహించాల్సి ఉండడం వలన ప్రత్యక్షంగా ఓటు వేసే అవకాశం లేనివారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చని చెప్పారు. దీనికోసం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ఐదు రోజుల లోగా, అంటే ఏప్రిల్ 22లోగా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫారం-12(డి) సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా శాఖల వారీగా వివరాలు సేకరించాలని ఉన్నతాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వివరాలు వచ్చిన తరువాత పోస్టల్ ఓటింగ్ కేంద్రము, సమయము, తేదీ, ఇతర వివరాలను అనంతరం తెలియజేస్తామన్నారు. ప్రత్యక్షంగా ఓటు వేసే అవకాశం లేనివారు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా ఫారం-12(డి) ద్వారా నమోదు చేసుకునేలా చూడాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి, ఏఎస్పి కె.నాగేశ్వరరావు, డిఆర్ఓ ఆర్. శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పెళ్లి ఇంట విషాదం



**మొదటి పేజీ తరువాయి**

అరుణ(50) తలపనేని దివ్య (28) గుళ్ళపల్లి శ్రావణి (22)లు మృతి చెందారు. కారు ముందు సీట్లో కూర్చుని ప్రయాణిస్తున్న రాయిని వేణు, తలపనేని వినోద్, తలపనేని రామ్‌కు తీవ్ర గాయాల పాలయ్యారు. వైద్యం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కొరకు ఒంగోలులోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం సమాచారం అందుకున్న సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్సై అందే నాగేశ్వరరావు పోలీస్ సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాల తరలించారు. ఈ ప్రమాదానికి కారణం కారు డ్రైవర్ అతివేగం వలన, నిద్ర మత్తు కారణంగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనతో పాల్వంచలో నూతన వధూవరుల ఇంట వివాహ సంతోషం కొన్ని గంటలకే ఆవిరైపోయింది. ముఖ్యంగా వధువు తల్లి అరుణ చనిపోవడంతో గుర్రంవారిపాలెంలోని బంధువులు గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

## సమన్వయంతో పని చేద్దాం

**మొదటి పేజీ తరువాయి** యోగయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాను సారం రాబోవు సాధారణ ఎన్నికలలో టీడిపి, బిజెపి, జనసేనల ఉమ్మడి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి అఖండ విజయం అందించాలన్నారు. దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో మూడు పార్టీలు సమన్వయ కమిటీని ఎర్పాటు చేసుకోవడం సంతోషదాయకం అన్నారు. బిజెపితో పొత్తు వలన మాపార్టీకి నైతిక విజయం చేకూరినట్లేనని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014 ఎన్నికలలో నా విజయం కోసం యోగయ్య యాదవ్ అహర్నిశలు కష్టపడి పని చేసి నా విజయానికి దోహద పడ్డారని కొనియాడారు. ఈ జగన్ మోహన్ రెడ్డి రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే ప్రజలు నష్టపోతారన్నారు. గెలిచిన తదుపరి స్థానిక సమస్యలతో పాటు నామినేటెడ్ పదవులలో కూడా బిజెపికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ శెగ్గం శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వి కృష్ణారెడ్డి, జిల్లా ఇంఛార్జి రవిశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్. కల్యాణ్ చక్రవర్తి, బి. పద్మావతి, జే. కోటేశ్వరి, ఐ. సత్యవతి, బి. ఆంజనేయులు, రాయపాటి అజయ్, సీతారామయ్య, రవి యాదవ్, మురళి యాదవ్, కటారి సుధాకర్ యాదవ్, సింగోతి రాజేష్ వర్మ, చాపల హరికృష్ణ, పెట్లూరి ప్రసదరావు, రాము, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ కుమారుడు శ్రీహర్ష వివాహం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కుమారుడు శ్రీహర్ష వెడ్స్ యోగశ్రీల వివాహం ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డులో గల ఎ1 కన్వెన్షన్‌లో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి హైకోర్టు జడ్జి కే.మన్మధరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు & ఒంగోలు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ దామచర్ల జనార్ధన్‌రావు,ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముత్తముల అశోక్ రెడ్డి, దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గోరంట్ల రవికుమార్, ఎర్రగొండపాలెం నియోజకవర్గఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బి.ఎన్ విజయకుమార్, చీరాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మద్దులూరి మాలకొండయ్య, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య, కోటపాటి జనార్ధన్ గారు, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే కర్ణం బలరామకృష్ణమూర్తి, కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, అఖిల భారతీయ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు పట్టిబోయిన మాల కొండయ్య యాదవ్, వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు, తెదేపా రాష్ట్ర నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## శ్రీ సూర్య విద్యానికేతన్‌లో యూత్ పార్లమెంట్



ఒంగోలు, మేజర్‌న్యూస్: గురువారం సాయంత్రం నగరంలోని అన్నవరప్పాడు రెండో లైన్లోని శ్రీ సూర్య విద్యానికేతన్ ఉన్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో యూత్ పార్లమెంట్ నిర్వహించారు. ముందుగా స్పీకర్ స్థానంలో ఉన్నటువంటి తొమ్మిదో తరగతి విద్యార్థిని ఏకాంతిక సిరి విద్యార్థినీ విద్యార్థులతో అనగా ధనుష్ రోహిణి విగ్నేష్ బాబులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి ప్రశ్నావళిని ప్రారంభించారు. పార్లమెంటు సభ్యులుగా వ్యవహరించిన విద్యార్థులు ప్రస్తుతం దేశంలోని సమస్యలపై ప్రశ్నలు అడుగుచుండగా మంత్రులుగా వ్యవహరించిన విద్యార్థిని విద్యార్థులు సరైన సమాధానాలను దీటుగా ఇస్తూ సబికులను ఆకట్టుకున్నారు తదుపరి శ్రీలంక పార్లమెంటు సభ్యులకు స్వాగతం పలికారు. సభలో రైతుల ఆత్మహత్యలపై డిబేటు ఆహుతులను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముందుగా పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యూత్ పార్లమెంటుకు ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్ర మాజీ కోఆర్డినేటర్ చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ ప్రశాంతి పున్నమి హాస్పిటల్లు హాజరైయ్యారు. యూత్ పార్లమెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ బిఎస్ఆర్ శాస్త్రి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్చార్జి ప్రిన్సిపాల్ శారదా రాణి, ఐఐటి ఇంచార్జ్‌ప్త్ర గోపాలకృష్ణులు పాల్గొన్నారు. యూత్ పార్లమెంట్లో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మన గ్రామానికి - మన సత్యన్న



సింగరాయకొండ మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామస్థాయి ఆత్మీయ సమావేశాలలో భాగంగా పాకల పంచాయితీలోని పల్లెపాలెం, పాకల గ్రామం,చెల్లెమ్మ గారి పట్టపాలెం,క్రాంతినగర్, పోతయ్య పట్టపాలెంలలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, నియోజకవర్గ పరిశీలకులు లిఅడక స్వాములు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.

## చికిత్స పొందుతున్న వివాహిత మృతి

కనిగిరి, మేజర్‌న్యూస్ : అనారోగ్య సమస్యతో బాధపడుతూ వివాహిత ఉరి వేసుకొని వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది .కనిగిరి పట్టణం తిరుమలవారివీధికి చెందిన షేక్ నాయబ్ రసూల్ భార్య నూర్జహాన్ (41) గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నది. బుధవారం అర్ధ రాత్రి సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఉండగా కుటుంబ సభ్యులు గుర్తించి ఆమెను చికిత్స నిమిత్తం ఒంగోలులోని ప్రయివేటు వైద్యశాలలో చికిత్స చేయిస్తుండగా గురువారం మృతి చెందింది. మృతురాలికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలి కుమార్తె పిర్యాదు మేరకు ఎస్సై టి.త్యాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కాలిపోయిన విద్యుత్ మోటర్

### - తాగునీటికి అంతరాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీ పరిధిలోని వి ద్యుత్ మోటారు కాలి పోయిన కార ణంగా తాగునీ రుకు అంతరాయం ఏర్పడి ందని గ్రామ సర్పంచ్ ధారా రవికి రణ్మయి చన్నయ్య తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలోని పంచాయతీ ఆఫీస్ దగ్గర ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ కు నీటిని సప్లై చేసే విద్యుత్ మోటారు కాలిపోయిన కారణం గా,ఆ వాటర్ ట్యాంకు ద్వారా వచ్చే గ్రామములోని ఏరియాలకు తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుం దని రవికిరణ్మయి తెలిపారు.విద్యుత్ మోటర్ కాలిపోయినందువలన కొత్త మోటర్ ఆర్డర్ చేసి శుక్రవారం ఉదయ ం బిగించి సాయంత్రానికి మంచి నీటి సరఫరా చేయగలమని ఆమె పేర్కొ న్నారు.ఈ అసౌకర్యమైన విషయాన్ని గ్రామ ప్రజలు గమనించి సహృదయంతో సహకరించవలసిందిగా సర్పంచ్ కోరారు. సమావేశంలో గ్రామ కార్య దర్శి కోట శ్రీనివా సరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని పల్లికోన మాజీ సర్పంచ్,రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయన ప్రసాదరావు,గ్రామ మాజీ సర్పంచ్ మండవ రామకోటేశ్వరరావులు అన్నారు.గురువారం గ్రామంలోని 4,5 వార్డులలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్డీఏ కూటమి అభ్యర్థి,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు గెలుపు కోసంఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు రావాలన్నా,కార్మికులకు ఉపాధి కల్పన జరగాలన్న, రాష్ట్రంలోని రోడ్ల అభివృద్ధి చెందాలన్నా,సమాజంలో శాంతి భద్రత నెలకొనాలన్న,కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టాలని వారు కోరారు.ఇందుకు గాను ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు.ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను, సూపర్ సిక్స్ పథకాలను కుటుంబాల వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్, వేమూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావూరి వరప్రసాద్ తదిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్సిపిలోకి 25 కుటుంబాలు చేరిక



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు గురువారం రాజంపల్లి గ్రామానికి చెందిన చిలక ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలు వైసీపీలో చేరారు వీరందరికీ ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితులకు పెద్దపేట సీఎం జగన్ మోహన్ రెడ్డి వేస్తుండడం చూసి దానికి ఆకర్షితులై వైసీపీ పార్టీలోకి చేరికలు రోజుకు రోజుకు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఒక సామాన్య కార్యకర్త అయిన నన్ను పార్టీ గుర్తించి ఈరోజు నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది. అదేవిధంగా వచ్చే రోజులలో మీకు కూడా తగిన ప్రాధాన్యత పార్టీలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలక ఇజ్రాయిల్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, సర్పంచ్ అరుణాపాయి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీకి నైపర్ మంజూరు చేయండి: డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి




మార్కాపురం, మేజర్‌న్యూస్: దేశంలో ఫార్మా రంగం అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్విరా మంగా కృషి చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని బాల నగర్ నైపర్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అక్కడి పరిస్థితులను, సదుపాయాల గురించి సంస్థ ఇంచార్జి డైరెక్టర్ నండూరి శ్రీనివాస్, అలాగే విద్యార్థులను అడిగి తెలుసుకున్న డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి.. ఒక ఫార్మా కంపెనీ అధినేతగా సంతోషం వ్యక్తం చేస్తున్నాన న్నారు.. భారతదేశంలో ఏడు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఉన్నాయని, దేశంలో ఔషధ విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఈ సంస్థలను స్థాపించిందని దీనిద్వారా భారతీయ ఔషధ రంగం మరింత వృద్ధి చెందిందని వెల్లడించారు. ఒక్క హైదరాబాదులోని నైపర్ కేంద్రానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏకంగా 1500 కోట్ల రూపాయలు వెచ్చించిందని ఆయన తెలిపారు. ఇక్కడ నైపర్ శాశ్వత క్యాంపస్ నిర్మాణం కోసం 50 ఎకరాల ఐడిపిఎల్ భూమిని ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కొత్త ఔషధాల అభివృద్ధి, ఆవిష్కరణపై నైపర్‌లు దృష్టి సారించా యని ముఖ్యంగా క్యాన్సర్, మధు మేహం, గ్యాస్ట్రిక్, అంటు వ్యాధులకు వ్యతిరేకంగా ఔషధాల తయారీ కోసం నైపర్‌లు ఉపయోగప డుతున్నాయ న్నారు. మోదీ వచ్చాకే దేశీయంగా బల్క్ డ్రగ్ తయారీని పెంచడానికి, చైనా నుంచి దిగుమతి చేసుకోవడం ఆధారప డటాన్ని తగ్గించారని అందులో భాగంగా దేశవ్యాప్తంగా బల్క్ డ్రగ్ పార్కులను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ బల్క్ డ్రగ్ పార్కుల అభివృద్ధికి ఈ నైపర్‌లు ఎంతో ఉపయోగపడతాయని నైపుణ్యంతో కూడిన మ్యాన్ పవర్ కొరత రాకుండా ఉంటుందని చెప్పారు. అలాగే భారతీయ ఫార్మా పరిశ్రమ జనరిక్ ఔషధాలలో ప్రపంచం అగ్రగా మిగా ఉందన్న ఏలూరి. అందు లో మన హైదరాబాదు తొలి స్థానాల్లో ఉంద న్నారు. నైపర్ కేంద్రాలను ఏర్పా టు చేయడం వలన ఫార్మా విద్యా ర్థులతో పాటు సంస్థలకి మరిన్ని ప్రయో జనాలు కలుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఏపీలో కూడా పశ్చిమ ప్రకాశం వంటి వెనుకబడిన ప్రాంతంలో నైపర్ ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధిని సాధించవచ్చని రాబోయే రోజులలో ఆ విధంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు.

## గ్రామ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నా లక్ష్యం: డా. ఎస్.విజయమ్మ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అప్పికట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తూర్పు పిన్నిబోయినవారిపాలెం లో వాంతులు విరోచనాలతో బాధపడుతున్న వారిని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.విజయమ్మ పరామర్శించి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. వారు తీసుకునే మంచినీటిలో ఆహారంలో సమస్య తెలుసుకొనుటకు ఆహార నమూనాలను మంచి నీటి నమూనాలను రీజనల్ లేబరేటరీ గుంటూరుకు పంపించామన్నారు. గ్రామంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండేంతవరకు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని కొనసాగించ వలసినదిగా వైద్యులకు ఆదేశించారు. సూపర్వైజర్ లకు, ఆరోగ్య శఖ సిబ్బంది 24 గంటలు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి విధులను నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు.రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా జరుగుతున్న తీరును ఈవో పి ఆర్ డి ని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డా.మోహన్ క్రిష్ణ (ఐ డి ఎస్ పి) జిల్లా అంటువ్యాధుల విభాగము సూపర్వైజర్ జి. రవికుమార్ పర్యవేక్షించారు.

## వైఎస్ఆర్సిపి ప్రచార వాల్ పోస్టర్ స్టిక్కర్స్ ఆవిష్కరణ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార వాల్ పోస్టర్ స్టిక్కర్స్‌ను ఎర్రగొండపాలెం వైఎస్ ఆర్సిపి కార్యాలయం నందు ఎర్రగొండ పాలెం ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచ్ అరుణ భాయ్, మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, త్రిపురాంతకం జడ్పిటిసి మాకం జాన్ పాల్, జడ్పిటిసి వ్యాగ్యానాయక్ పాల్గొన్నారు.

# మేము గిరిజనులమే అంటూ తహశీల్దార్‌కు వినతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం నాగరాజు కాలనీలోని కోయ జాతికి చెందిన గిరిజనులు గురువారం స్థానిక తాసిల్దార్‌కు తాము గిరిజనులమే అంటూ వినతి పత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళితే గిరిజన కోయ జాతి సంతతికి చెంది త్రిపురాంతకం మండలంలో నాగరాజు గిరిజన కాలనీ పేరుతో కొన్ని కుటుంబాలను ఏర్పాటు చేసుకొని ఇక్కడే నివాసం ఉంటున్నాము. త్రిపురాంతకం రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం వారు గిరిజనులైన తమలో కొందరికి భూమి పట్టాలు ఇచ్చింది. ఈ విషయమై స్థానికులు కొందరు త్రిపురాంతకం గ్రామపంచాయతీలో గల భూమిని రెవెన్యూ వారు అక్రమంగా కొందరికి కట్టబెట్టారని మార్కాపురం సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గిరిజనులకు పట్టాయి ఇచ్చిన అటవీ ప్రాంతం వెళ్లి పరిశీలించారు. అందుకు స్థానికులు అందరూ ఇక్కడ పట్టాలు పొందిన వారు గిరిజనులు, కోయవారు కాదని వీరంతా వెనుకబడిన కులాలకు తరగతులకు చెందిన వారని ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన భూమి పట్టాలు ఇచ్చింది. ఈ భూమిని పొందేందుకువీ రు అర్హులు కాదని ఫిర్యాదు చేశారు అందుకు సమాధానంగా తాము గిరిజనులమేనని ఈ విషయంలో కొందరు మాపై అసూయతో ఫిర్యాదు చేశారని ఇలాంటి అసత్య ఆరోపణలు నమోదని వారు స్థానిక తాసిల్దార్ ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అందుకు నిదర్శనం శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో కోయవారికి అన్నదాన సత్రం కొరకు భూమిని కూడా ఇస్తే ప్రతి ఏటా మహాశివరాత్రికి అన్నదాన సత్రం కూడా నిర్వహిస్తున్నామని ఈ విషయాన్ని కూడా ఉన్నస్థాయి అధికారులకు తెలియజేస్తున్నామని గిరిజనులు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. స్థానికులు కొందరు ప్రభుత్వ పరంగా గిరిజనులమైన మేము ప్రభుత్వ నుండి పొందే ప్రతిఫలాలు చూసి ఓర్వలేక మాపై గిరిజనులు కాదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు అందజేసిన వినతిపత్రంలో తెలిపారు. ఈ వినతి పత్రంసమర్పించిన వారిలో నాగరాజు, గోవిందు, మోతే సరస్వతి, రవి, రామచంద్రయ్య, నరసింహ, మరికొందరు కలిసి ఈ వినతి పత్రాన్ని స్థానిక తహశీల్దార్‌కు గురువారం సమర్పించారు.

# బూటకపు మాటల్లో భాగమే కోన బంగారు బాపట్ల నా లక్ష్యం: నామన




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ ప్రజలకు బూటకపు మాటలు చెప్పి శాసనసభ్యుడుగా గెలిచిన కోనా రఘుపతి ఇచ్చిన వాగ్దానాలన్నీ అటకెక్కించి ఇప్పుడు కొత్తగా బంగారు బాపట్ల నా లక్ష్యం అంటూ మళ్ళీ ఓట్లు అడిగే అర్హత లేదన్నారు నామన.బాపట్ల పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రస్తుతం ఎమ్మెల్యే కోన రఘుపతి చేసిన వాగ్దానాలు పూర్తి చేయకుండా ఎన్నికల ప్రచారం చేయడం. బాపట్ల నియోజకవర్గాన్ని తన హయాంలోని అభివృద్ధి చేశానని అనడం హాస్యస్పదంగా ఉంది.గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాల్లో ప్రధానమైన అంశాలు తెలిపారు.బాపట్ల జిల్లాను ఏర్పాటు చేస్తానన్నారు.సూర్యలంక తీర ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలను ఈ వ్యవసాయ విద్యాలయంగా ఏర్పాటు చేస్తానన్నారు.బాపట్ల నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు భూమి వరకు సాగునీరు అందించే విధంగా ప్రణాళిక రూపొందించి సమస్యను శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని మరి ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్క రిస్తానన్నారు.బాపట్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామం లోని మరియు మండల కేంద్రాలకు అనుసంధానమైన రోడ్లను పునర్మించి మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. బాపట్ల పట్నంలోని దోమల సమస్యను నివారించుట గాను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను నిర్మించి సమస్య ను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.పైన చెప్పినవన్నీ గత ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల నియోజక వర్గం లోని ప్రజలకు చేసిన వాగ్దానాలు. గత ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలను ఎన్ని పూర్తి చేశారనేది ప్రజలకు తెలియజే యాల్సిన బాధ్యత వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి మీద ఉంది. లేని పక్షంలో బాపట్ల నియోజకవర్గ ప్రజలను క్షమాపణ కోరాలని అన్నారు. చేసిన అభివృద్ధి మీద ప్రజల సమ క్షంలో మరియు పత్రికా ముఖంగా చర్చికి సిద్ధమేనా అని అడిగారు. ఇలాంటి కళ్ళు బుల్లి మాటలు చెప్పే ఈ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి వారిని ఓడించవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని ప్రజ లను కోరారు. బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి అభివృద్ధి పథంలో బిజెపి-తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో బాపట్ల మరియు పీవీ పాలెం మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, హుస్సేన్ బేగ్ (దాదా), బాపట్ల పట్టణ నాయకులు ఆరమల్ల సుజిత్, షేక్ కరిముల్లా, షేక్ ఆసిఫ్, షేక్ మున్నా, అన్సారి, నామన శ్యామ్ కుమార్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నాం: ఎస్ఐ బాజిరెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రానున్న సార్వ త్రిక ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక ఎస్ఐ ఏ.బాజి రెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని ఉలవపాడు, కరేడు, చిన్న పల్లిపాలెం, అలగాయ పాలెం గ్రామాల్లో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలందరూ శాంతి యుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన, శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విన్నకోట సత్యప్రసాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ కి 2024 -25 సంవత్సరమునకు జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విన్నకోట సత్యప్రసాద్ 43 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. నాలుగుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికైన సత్య ప్రసాద్ ను బార్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఉపాధ్యక్షురాలిగా జి.ఎస్ ఎన్ మోహిని, జనరల్ సెక్రెటరీ ఎల్. సాంబయ్య, జాయింట్ సెక్రెటరీ కె. కొర్నేలియా, కోశాధికారిగా ఏటి. నటరాజన్, లైబ్రరీ సెక్రెటరీగా ఈ. ప్రేమ్చంద్, మహిళా ప్రతినిధిగా కత్తి. నాగలక్ష్మి ఎన్నికైనారు. ఈ ఎన్నికలను ఎన్నికల అధికారిగా బెజ్జం వెంకటేశ్వర్లు వ్యవహరించగా ఉప ఎన్నికల అధికారిగా ఏ.మాధవి, జి.కిషోర్ వ్యవహరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ నూతన పాలక మండలి ఎన్నిక



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘంనకు 2024-25 సంవత్సరంగాను నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి ప్రముఖ న్యాయవాది గుజ్జర్లమూడి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గంని ఆయన ప్రకటిం చారు. జరిగిన ఎన్నికలలో బార్ అధ్యక్షులుగా కేశన వెంకట గోపాలరావు 50 ఓట్ల మెజారిటీతో ,జి.వి.గిరిధర్ కార్యదర్శిగా 81 ఓట్ల మెజారిటీతో ఓ.రాంబాబు సం యుక్త కార్యదర్శిగా 52 ఓట్ల మెజారిటీ ఓ, కె.సంజయ్ గ్రంథాలయ కార్యదర్శిగా 101 ఓట్ల మెజారిటీ గెలుపొంది ఎన్నికైనట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడుగా పి.భూ షణం, కోశాధికారిగా వై రాజేష్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి పి. నాగాంజనేయులు, ఐదుగురు కార్యవర్గ సభ్యులు వై ధర్మతేజ, ఆళ్ల. సూరిబాబు, జి. రామారావు, నల్లూరి వెంక టేశ్వరరావు, జి కుమార్ న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి గుజ్జర్లమూడి తెలిపారు. ఎన్ని కలు ప్రశాంత వాతావరణంలో జరిగదానికి సహకరించిన సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అన ంతరం వారికి ఎన్నిక విజేత ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

# ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది



బాపట్ల, మేజర్‌న్యూస్: చెక్ పోస్ట్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి అవకాశం ఉన్న వస్తువుల తరలింపును అడ్డుకునేందుకు బాపట్ల జిల్లాలో ప్రస్తుతం మొత్తం 12 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామన్నారు. ఇతర జిల్లాల సరిహద్దులలో 9 చెక్ పోస్ట్ లు, జిల్లాలో అంతర్గతంగా ప్రధానమైన ప్రదేశాలలో మరో 3 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు . చెక్ పోస్ట్ ల యందు రోజువారి మూడు షిఫ్టులలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ 24 గంటలు అప్రమత్తంగా వుండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీరు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకుంటారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహనాల తనిఖీల సమయంలో చెక్ పోస్ట్ పోలీసులకు సహకరించాలని తెలిపారు. జిల్లాలోకి ఎలాంటి అక్రమ మద్యం, నగదు, ప్రలోభాలకు గురిచేసే వస్తువుల రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనకి చేయాలన్నారు. ఆర్టీసీ బస్సులు ,ప్రభుత్వ వాహనాలపై ఎలాంటి అనుమానం కలిగిన తక్షణమే తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా 50 వేలకు మించి ఎక్కువ నగదును తరలిస్తుంటే వాటిని సీజ్ చెయ్యాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో పోలీసు అధికారులు, సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రధాన రహదారులు, కూడళ్ల ద్వారా వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, అక్రమ మద్యం, ప్రజలను ప్రలోభపెట్టె వస్తువులను సీజ్ చేస్తున్నారు.

# వైసిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం పట్టణంలోని నరవ రోడ్డులో గల సీతారామ కళ్యాణ మండపం నందు ఉదయం 10 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు. గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఏఎంసి వైస్ చైర్మన్లు ఏఎంసి డైరెక్టర్‌లు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, మండల పార్టీ కన్వీనర్‌లు, కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, జేసీఎస్ ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వైఎస్ఆర్సిపి పార్టీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి కోరారు.

# టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆనంద్ బాబు కోసం ప్రచారం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో బుధవారం సాయంత్రం టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనంద్ బాబు గెలుపు కోసం ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ముద్రించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆనంద్ బాబుని గెలిపించాలంటూప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీ కృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికారి ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, సుంకర రాంబాబు ఎలవర్తి కోటేశ్వరరావు , నారాయణ,కోగంటి శివ వెంకటేశ్వం రావు, గుమ్మడి శివ, సంగం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్, వేములపల్లి మోహన్ కృష్ణ ,ధూళిపూడి కృష్ణ, తోట సాంబయ్య , మున్నంగి విజయ్, సిగిరి శెట్టిరా ఘవరావు, అనంతపురం తెలుగుదేశం పార్టీ నాయకు లు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భట్టిప్రోలులో రెండవ రోజు ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో 2 వ రోజు రైలు పేటలో గురువారం సాయంత్రం భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో,పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం జరిగింది.సాయిబాబా ప్రతి ఇంటి వద్ద మాట్లాడుతూ గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరాన్ని వివరించారు.రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో జరగాల%శీ%టే మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉన్నదని, అదేవిధంగా వేమూరు నియోజకవర్గంలో నక్కా ఆనందబాబును అఖండ మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది.ఈనెల 31వ తేదీ రేపల్లెలో జరగనున్న చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని సాయిబాబా కోరారు.ఈప్రచార కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కనపర్తి సుందర రావు,వేమూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జున రావు,ఎస్టీ సెల్ నాయకులు పురేటి మాణిక్యాల రావు,భట్టిప్రోలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,ఇబ్రహీం బెగ్, డొక్కు శ్రీనివాస రావులు, పద్మజాసుబ్బు,జంగం శాంసన్, ఇర్ఫాన్ బేగ్,అదిన బసవపున్నయ్య, ఇంతియాజ్, లంకా ప్రసాద్, నాగరాజు, కొలుసు పోతురాజు,కుందేటి బసవకోట్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

# బదిలీపై వెళ్తున్న పోస్టల్ సూపరిండెంట్ కె.శ్రీనివాస్ ఘనసత్కారం




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టల్ సూపర్డెంట్ కే.శ్రీనివాస్ సాధారణ బదిలీపై విజయనగరం వెళ్తున్న సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్‌లో పోస్టల్ సిబ్బంది కే.శ్రీనివాస్‌కు పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కాపురం శాఖలో వారు అందించిన సేవల గురించి మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మధుసూదన్, ఐపి అలీ, ఐపీ శ్రీనివాస్, పోస్టుమాస్టర్ రాజేంద్రప్రసాద్, హర్షద్ ఖాన్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో గల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ ఎన్టీఆర్ భవన్ నందు తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్ర మం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండలం లోని ఎంపీడీవో ఆఫీసు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ భవన్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఏర్పాటుచేసిన తెలు గుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్య క్రమం నిర్వహించడం జరుగు తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ పాల్గొంటున్నారు. తాళ్లూరు మండలంలోని తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఇదే మా ఆహ్వా నం. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొ ని కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సినదిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరు గుతుంది, సమయపాలన పాటించి ఖచ్చి తంగా 10 గంటలకు పాల్గొనవలసిందిగా కోరుచున్నామని మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డీ ఓబుల్ రెడ్డి తెలిపారు.

## ఈత కొలనులో పడి యువకుడు మృతి



దర్శి, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో ఈత కొలనులో పడి దర్శికి చెందిన యువకుడు మృతి చెందిన సంఘ టన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎ.పి.టి.ఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్ రెడ్డికి కుమారుడు, కుమార్తె కలరు. కుమారుడు వాకా అఖిల్ రెడ్డి (23) సివిల్స్ కోచింగ్ తీసుకుంటు హైదరాబాద్‌లో ఉంటు న్నాడు. బుధవారం రాత్రి ఈత కొడుతు ండగా గుండె పోటుకు గురి అయ్యి మృతి చెందారు. పలు ఉపాధ్యాయ సంఘాలు జనార్దన్ రెడ్డి కుమారుడు మరణం తీరని లోటు అని అఖిల్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## ఉగ్రకు అండగా మాదిగలు

**- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ**

కనిగిరి, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడటమే కాకుండా వర్గీకరణ అనేది తండ్రి వైస్సార్ చివరి కోరిక అని ఆరోజు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక



వర్గీకరణ గురుంచి మాట్లాడకుండా మాదిగ జాతిని వంచించడం ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ



కూటమికి ఎమ్మార్పీఎస్ సంఘీభావం తెలియజేస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు పెరిగిపోయాయని తెలిపారు. దళితులను నమ్మించి మోసం చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్ పైకి ఒకలాగ కనిపిస్తాడు. లోపల దళితులను అనగదొక్కడమే ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉగ్ర నరసింహారెడ్డి కంకణం కట్టుకుని సేవ చేస్తున్నాడని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో మాదిగల తలరాత మారాలంటే ఉగ్రనరసింహారెడ్డి గెలవాలని చెప్పారు. మాదిగలు అందరూ ఐకమత్యంతో ఉగ్రనరసింహారెడ్డిని గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని కోరారు. ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు మాదిగల మలుపు అంటూ ఎమ్మార్పీఎస్ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిమూలపు ప్రకాశం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు, ఎమ్ఎస్‌పి జిల్లా అధ్యక్షుడు తొరేటి ఆనంద్ మాదిగ, నియోజకవర్గ అధ్యక్షుడు రావినూతల కోటయ్య మాదిగ, బీజేపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అక్కపాలెంలో వైసీపీ వీడిన పది కుటుంబాలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో వైసీపీ పార్టీ రోజు రోజుకీ తగ్గుతూ వస్తోంది. వైసీపీ పార్టీ విధానాలు నచ్చక వైసీపీని వీడి టీడీపీలోకి చేరికలు ఉపందుకున్నాయి. ఎక్కడ చూసినా ఏ గ్రామాల్లో చూసిన ఒక్కటే మాట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం. ఈ క్రమంలోనే





గురువారం రెంటపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుల్లలచెరువు మండలం అక్కపాలెం గ్రామం నుంచి వైసీపీ నుంచి టీడీపీలోకి 10 కుటుంబాలు చేరాయి.వీరికి ఎరిక్షన్ బాబు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. పార్టీలో చేరిన వారిని అభినందించాడు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలబడుతుందని ఏ సమస్య వచ్చిన నేరుగా తననే వచ్చి చెప్పుకోవచ్చు అని తెలుగుదేశంలో మధ్యవర్తి ఉండరని వారికి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు యర్రగొండపాలెంలో ఎరిక్షన్ బాబు వెలవబోతున్నరని ఆయన అన్నారు. ఈ సందర్భంలో రెంటపల్లి సుబ్బారెడ్డి, పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, యర్రయ్య, అనిల్, వెంగయ్య తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి

అద్దంకి, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమి ఘన విజయం సాధించబోతుందని అందుకు అనుగుణంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పంగులూరు మండలం ముప్పవరం మండల పార్టీ కార్యాలయంలో పలు గ్రామాల నేతలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ



ఓటర్ లిస్టు పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఏపీ ప్రజలు చాలా కష్టాలు పడ్డారని వ్యవస్థలో మార్పు, విధానాల మార్పులు ఏపీ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. యువత భవితకు కావాల్సిన నమ్మకం భరోసాని జగన్ రెడ్డి ఈ జన్మకి ఇవ్వలేడని ఇప్పటికే అర్థమైంది అన్నారు. టిడిపి బిజెపి జె ఎస్ పి చేతులు కలపడం అనేది వ్యక్తిగత ప్రయోజనాల కోసం మాత్రమే కాదని దివాలా తీసిన రాష్ట్రానికి జీవసత్వాలు అందించాలనే లక్ష్యంతో మూడు పార్టీలు జతకట్టాయన్నారు. పేదవాడి కడుపు నింపే అన్నా క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత మరల తెరుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తామని, గంజాయి, డ్రగ్స్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ని నిలబెట్టే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. ఎన్నో సాగు, తాగునీటి ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించిందని, ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ విభజన తర్వాత 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. విభజన అనంతరం ఐదు సంవత్సరాల టిడిపి పాలనలో సాగునీటి రంగానికి 68 వేల కోట్లు ఖర్చు చేసిందని నీటి లభ్యత ఉంటేనే ఏ ప్రాంతంలోనైనా పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు ప్రతి నెల 3 వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15వేలు, అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా 20 వేలు, దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, బీసీ వర్గాలకు 50 సంవత్సరాలకే పింఛన్ ఒంటి పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకువెళ్లాలన్నారు. వైకాపాకు వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళమని ఈ ప్రజాగళానికి వైసిపి బంగాళాఖాతంలో కలిసిపోవటం ఖాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి

**- టిడిపిలో చేరేందుకు క్యూ కడుతున్న వైసీపీ నేతలు**

**- ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన మార్టూరు వైసిపి సీనియర్ నేత కొనకంచి**

**- ఆయనతో పాటు గోపు వెంకట్రావు, గంగయ్య, కొమ్మెర వెంకట్రావులు టిడిపి తీర్థం**

**- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి**


మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరేందుకు వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. తాజాగా



గురువారం మార్టూరుకు చెందిన వైసిపి సీనియర్ నేత కొనకంచి మురళి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు మార్టూరు తూర్పు బజారుకు చెందిన వైసీపీ నేతలు రొంపిచర్ల గోపు వెంకట్రావు, సత్తెనపల్లి పరుశురాం, తానికొండ గంగయ్య, కొల్లా బ్రహ్మం, తొండెపు శ్రీను, కొనకంచి సాంబయ్య, పొట్లు శ్రీనులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే విజయనగర్ కాలనీకి చెందిన కొమ్మెర వెంకట్రావు, కొమ్మెర అంకలరావు, కొమ్మెర ప్రభాస్‌లకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ వైసిపి చేసిన అరాచకాలు దౌర్జన్యాలు దుర్మార్గాలు నచ్చక అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతో సాధ్యమని తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి ఖాళీ అవుతుందన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆహార పదార్థాలలో కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కుమార్ అన్నారు. ఫుడ్ సేఫ్టీపై గురువారం స్థానిక వేటపాలెం, శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి



ఆలయంలో వ్యాపారు లకు ఆహార భద్రతపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుం విధించటం జరుగుతుందన్నారు. కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహాని జరిగితే రూ.10లక్షల జరిమానా విధించటం జరుగుతుందని చెప్పారు.

## తెదేపాలో చేరిన కొంగపాడు వైసీపీ నేతలు



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని కొంగపాడు గ్రామ సర్పంచ్ గునుపూడి రమాదేవి బ్రహ్మయ్య అనుచరులతో కలసి గురువారం తెదేపాలో చేరారు. పంగులూరు మండలం ముప్పవరం పార్టీ కార్యాలయం దగ్గర ఉన్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. వారందరికీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. అందరూ కలసికట్టుగా పనిచేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.

## టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వ సాధన లక్ష్యంగా పనిచేయాలి

**- టీడీపీ అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డి**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడమే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు సమన్వయంతో మిత్రపక్షాలను కలుపుకుని రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ,



చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యకతను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని అదేవిధంగా టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు గురించి విస్తృత ప్రచారం చేయాలని మండలంలో టీడీపీ శ్రేణులు జనసేన బిజెపి నాయకులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి భారీమెజారిటీతో గెలిపించడానికి కృషిచేయాలని అదేవిధంగా సూపర్ సిక్స్ నమోదుపై ప్రత్యేక దృష్టిపెట్టి పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, మండల తెలుగురైతు అధ్యక్షుడు తులాబందుల చినగురవయ్య, క్లస్టర్ ఇంచార్జి యస్.సి.మాలకొండయ్య, ఉపసర్పంచ్ పి.నరసయ్య, దాసరి మల్లికార్జున, పి.రవికుమార్, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో తెదేపా విజయఢంకా మ్రోగించటం ఖాయం:కూటమి నేతలు







బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి బాపట్ల నియోజకవర్గ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పూల మాలలు వేసిన అనంతరం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో జరిగిన పత్రిక సమావేశంలో బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తాను రెండు లక్షల మెజారిటీతో గెలుపొందనున్నట్లు చెప్పారు, అలాగే బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ పరిధి లో గల ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగిస్తారని అన్నారు. దేశంలో ప్రధానిగా మోడీని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడటమే ఎన్ డి ఎ ప్రధాన లక్ష్యం అని కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు మోడీ ప్రధాని కావాలని చూస్తొందన్నారు, కరోనా టైంలో దేశంతో పాటు అనేక దేశాలకు మందు లు, వ్యాక్సిన్ లు ఉచితంగా అందించి ప్రపంచ దేశాలకు మోడీ భారతదేశ ఖ్యాతిని మరింత చాటి చెప్పారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రెండు వందల రూపాయలు ఉండే కరెంట్ బిల్లులు, వైసీపీ ప్రభుత్వంలో ఆరువందల రూపాయలకు పైచిలుకు దాటిందన్నారు, రాష్ట్రాభివృద్ధి, ఆర్థిక సంబంధమైన విషయాల్లో యువతను కార్యోన్ముఖులను చేయాల్సిన వైసీపీ ప్రభుత్వం నాశిరకమైన మద్యానికి బానిసల్ని చేసి వారి ఆరోగ్యాలతో ఆటలాడుతోందన్నారు. ఈ నెల 31తేదీన బాపట్లలో తెలుగు దేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో ను విజయవంతం చేయాలని ప్రజలకు కూటమి పార్టీల నేతలకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా, సంక్షేమ పాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలకోసం టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీలు కలిసిపని చేస్తున్నాయన్నారు. ప్రధాని మోడీ, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రాబోతుందని, అందుకు అనుగుణంగానే కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పని చేస్తున్నాయన్నారు. దుష్టపాలనను అంతమొందించి రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేసే ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని ఆయన అన్నారు.

పోలీసుశాఖలో ఎన్నో ఉన్నత పదవుల ను చేపట్టి నాలుగేళ్ల క్రితం పదవీ విరమణ పొందిన బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాజకీయల్లోకి రావడాన్ని రాష్ట్రానికే శు భ సూచకమన్నారు. అవినీతి పరుడ్ని ఇంటికి పంపి బాపట్ల నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నరేంద్ర వర్మ అన్నారు. విలువలతో కూడిన రాజకీయా లను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ సంద ర్భంగా ఈనెల 31వ తేదీ ఆదివారం జరగబోయే చంద్రబాబు నాయుడు రోడ్ షో ను జయప్రదం చేయాలని కూటమి పార్టీల శ్రేణులకు, నాయ కులకు ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ మాట్లా డుతూ ఎన్ డి ఏ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టీడీపీ, జనసేన బీజేపీ పార్టీలు పని చేస్తాయ న్నారు. ఇంతటి అరాచక పాలనను గతంలో తానెన్నడూ చూడలేదని జగన్ రెడ్డి పాలనపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. అందుకు అనుగుణంగా కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు కార్యా చరణను సిద్ధం చేయనున్నట్లు లక్ష్మీ నారాయణ ప్రకటించారు.జనసేన పార్టీ నియోజకవర్గ సమ న్వయ కర్త శివన్నారాయణ మాట్లాడుతూ అవినీతి పాలనకు చరమగీతం పాడటానికి మరెన్నో రోజులు లేవన్నారు. ఎన్ డి ఏ కూటమి త్వరలోనే అధికారంలోకి రానుందని అన్నారు,చంద్రబాబు సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాడికొండ దయాబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయ ప్రకాష్ నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సెలగల రాజశేఖర్ బాబు, బాపట్ల టీడీపీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీను, బాపట్ల పట్టణ టీడీపి ప్రధాన కార్యదర్శి విన్న కోట వీరయ్య నాయుడు, బాపట్ల పట్టణ నాయకులు షేక్ కరిముల్లా, బాపట్ల జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ దాసరి ఏసు బాబు, పిట్టలవాని పాలెం జనసేన మండల ప్రెసిడెంట్ హస్సేన్ బేగ్ (దాదా) బీజేపీ బాపట్ల పట్టణ అధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, పిట్టలవాని పాలెం బీజేపీ మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస రాజు, కర్లపాలెం బీజేపీ మండల అధ్యక్షులు సాంబ శివా రెడ్డి, బాపట్ల బీజేపీ రూరల్ అధ్యక్షులు కొమ్మినేని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

### చెక్ పోస్ట్‌ను పరిశీలించిన జేసీ గోపాలకృష్ణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, పోలీసు అధికారులకు సూచించారు. గురువారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మద్దిపాడు వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లాల సరిహద్దు చెక్ పోస్టును పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. అనంత రం మద్దిపాడు మండలంలోని దొడ్డవరం, ఎ.కొత్తపల్లి, లింగంగుంట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

## ఘనంగా సాకే శైలజనాథ్ జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శైలజానాథ్‌కు పుట్టిన రోజులు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళ ఆ ఆరోగ్యాలతోటి సుఖసంతోషాలతోటి రాజకీయంగా ముందు ముందు ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకున్నారు. 2024 సంవత్సరం ఎలక్షన్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ముఖ్య ఉద్దేశంగా కాంగ్రెస్ శ్రేణులు అంతా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు, నగర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దాసరి సతీష్ బాబు, ఎనిమిదవ డివిజన్ అధ్యక్షులు గాలి, సుమన్, సోషల్ మీడియా బృందం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ అడ్మిన్‌దే పూర్తి బాధ్యత

**వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర గ్రూపుల్లో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు**

**ప్రకాశం జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర గ్రూపుల్లో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి హెచ్చరించారు. త్వరలో జరగబోనున్న సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్లు, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, సరైన సమాచారం లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార, వాస్తవ దూరమైన పోస్టు, వీడియోలు, వార్తలు సామాజిక మాధ్యమాల్లో ఉంచినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని గురువారం పత్రికా ప్రకటన ద్వారా ఎస్పీ సూచిం చారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ (ఎక్స్) ఇతర గ్రూపుల్లో ఎవరైనా ఏదైనా అనాలోచిత తప్పుడు సమాచారం, బెదిరింపులకు పాల్పడేవి పోస్ట్ చేయబడితే దానికి పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మినే వహించాల్సి వస్తుందని తెలియజేశారు. గ్రూప్‌లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు తప్పకుండా అడ్మిన్ కి తెలిసి ఉండాలని, ఎవరైనా సభ్యులు అభ్యంతకరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూప్ నుండి తొలగించాలని, అభ్యం తకర, ఫేక్ న్యూస్, వదంతులుపై స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని, వివాదస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ చర్యలు తీసుకోకుంటే వారిపై ఐపిసి 153 ఏ సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేశ భద్రతకు ముప్పు కల్గించేవి, కుల, మత, వర్గ రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేవి, తప్పుడు సమాచారం, అసభ్యకర, అభ్యంతర, నేరపూరితమైన, బెదిరింపులకు పాల్పడేవి, వ్యక్తిగత పరపతి మనోభావాలు దెబ్బతీసే విధంగా మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు, ప్రజలను తప్పుదారి పట్టించే సమాచారం ఇతరులకు ఎట్టి పరిస్థితిలో షేర్ చేయ కూడదని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసభ్యకర, అభ్యంతరకర, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులకు సంబంధించిన సమాచారం మీకు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా ప్రకాశం జిల్లా పోలీస్ వాట్సప్‌నెంబర్: 9121102266కు సమాచారం తెలియ జేయండి. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# దళిత ద్రోహి మంత్రి మేరుగ

**27 దళిత పథకాలను రద్దు చేసినా నోరు మెదపని నాగార్జున**

**ఇంటింటా పర్యటనలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దాసరి రవి**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఈ రాష్ట్రంలో దళితులకు సంబంధించి 27 పథకాల రద్దు చేస్తున్న దళిత మంత్రిగా ఉండి కూడా ఈ ప్రభుత్వానికి ఒక్క మాట ప్రశ్నించకుండా దళితులకు ద్రోహం చేసిన వైసీపీ అభ్యర్థి మేరుగ నాగార్జున అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దాసరి రవి విమర్శించారు. మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామ పంచాయతీలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జల్లాపల్లి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ దాసరి రవి పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దళితులకు సంబంధించి 27 పథకాల రద్దు చేస్తున్న దళితుల దళిత మంత్రిగా ఉండి కూడా ప్రశ్నించకుండా దళితులకు అన్యాయం చేసిన ఈ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చినాక దళితులకు సంబంధించి 27 పథకాలు రద్దుచేసి దళితులకు అన్యాయం చేశారు. అదేవిధంగా దళిత విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మేస్చార్జీలు గత ఐదు సంవత్సరాల నుంచి పెంచకుండా దళితుల విద్యార్థుల పట్ల వివక్ష చూపించారు రాష్ట్రంలో దళితుల మీద దాడులు చేస్తూ దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తున్న ఒక్క మాట కూడా ఈ ప్రభుత్వ నడకుండా నిమ్మకనీరు ఎత్తకుండా ఉండడం మంత్రిగా ఉండి మెరుగు నాగార్జున సంతనూతల నియోజకవర్గం దళితుల ఓట్లు పడకుండా దళితులు దళితులు మేధావులు విద్యావంతుడు కృషి చేయాలని, ఈ వైసిపి ప్రభుత్వాన్ని దించే విధంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుత్తి రాజు, జానీ, గొల్లపల్లి ఎస్సీ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వారి ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ




కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజల స్వచ్ఛందంగా ఓటు వినియో గించుకోవడానికి సూచనగా గురువారం కొల్లూరు మండల పరిధిలోని కిష్కిందపాలెం, తోకలవానిపాలెం గ్రామాల్లో బిఎస్ఎఫ్, పోలీసు వారు ఫ్లాగ్ మార్చి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కొల్లూరు ఎస్సై రవీందర్ రెడ్డి, కొల్లూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరం ఏ1 కన్వెన్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ కుమారుడి వివాహానికి, ఎస్.బి సిఐ కె.రాఘవేంద్రరావు కుమార్తె వివాహానికి, పొదిలి నందు తిరుమలశెట్టి వారి వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, షఫీ, శిరిగిరి చలపతి, గుమ్మా గంగరాజు, పట్నం శ్రీను, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే అధికారులు ట్రయిల్ రన్



దర్శి, మేజర్‌న్యూస్: రైల్వే శాఖ అధికారులు గురువారం ట్రయిల్ రన్ నిర్వహించారు. నడికుడి శ్రీ కాళహస్తి రైల్వే లైన్ పనులు దర్శి వరకు పూర్తి అయ్యాయి. వినుకొండ నుండి దర్శికి గురువారం రైల్వే అధికారులు ట్రయిల్ రన్ నిర్వహించారు. ప్రయాణికులతో కూడిన రైలు దర్శి స్టేషన్‌కు చేరింది. గంటన్నర పాటు స్టేషన్లో రైలు ఆగింది. దానిని చూసేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చారు.

## గుండ్లకమ్మ జలాశయ డ్యాంలో మొసలి కలకలం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మల్లవరం వద్ద గల గుండ్లకమ్మ డ్యాములో గురువారం మొసలి కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే అన్నంగి గ్రామానికి చెందిన అనిల్ అనే మత్స్యకారుడు బుధవారం రాత్రి డ్యాంలో చేపలు పట్టేందుకు వలవేసి వెళ్లాడు. గురువారం ఆ వలను తీసుకునేందుకు డ్యామ్‌లోకి వెళ్ళగా వల తీసేటప్పుడు బరువుగా ఉండటంతో చేపలు ఎక్కువగా పడి ఉంటాయని ఆశతో లాగడంతో అందులో మొసలి చిక్కుకొని చనిపోయి ఉంది. ఈ విషయం తెలియడంతో స్థానికులు అధిక సంఖ్యలో డ్యాం వద్దకు చేరుకున్నారు. ఫారెస్ట్, మత్స్యశాఖ అధికారులు కూడా మొసలని పరిశీలించారు. మొసలినీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శశిభూషణ్ స్వాధీనం చేసుకున్నారు. మొసలిని పరిశీలించిన వారిలో ఫిషరీస్ జెడి చంద్రశేఖర్ రెడ్డి, ఏడి ఉషా కిరణ్, ఎఫ్‌డిఓ ఆశ, ఫిషరీస్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, మత్స్యకారులు ఉన్నారు.

# మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమే: ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మళ్లీ వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఏపీఐఐసీ చైర్మన్ ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి అన్నారు. మార్కాపురం మండలంలోని చింతకుంట్ల గ్రామ పంచాయతీలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో మరే ఇతర రాష్ట్రాలలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. డ్వాక్రా మహిళకు రుణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు మోసం చేశారని, రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి సొంత ఇంటి కలలు నిజం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. విద్య, వైద్య రంగాలలో అనూహ్యమైన మార్పులు తీసుకొచ్చి పేదవారికి మేలు చేశారన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రములో 16 మెడికల్ కళాశాలలు, సూపర్ స్పెషాలి టీ ఆసుపత్రి నిర్మాణం చేశామన్నారు. గతంలో ప్రభు త్వాలు ఇలాంటి ఆలోచన చేయలేకపోయారని అన్నా రు. రాష్ట్రంలో నాలుగు పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వమే అధికారంలోకి రావాలన్నారు. రేపు జరగబోయే ఎలక్షన్స్‌లో మార్కాపురం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్య ర్థి అన్నా రాంబాబుని, పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మాల కొండయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు మందంటి శివారెడ్డి, పంబి వెంకటరెడ్డి, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# 30 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో 30 వైసీపీ కుటుంబాలు మార్కాపురం నియోజ కవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అంగిరేకుల చిన్నోడు, అంగిరేకుల కాశయ్య, లోలా శ్రీను, పొడతరపు ఏడుకొండలు, తమ్మిశెట్టి లుదియా, తమ్మిశెట్టి వెంకటలచ్చమ్మ, బండారు వెంకటరత్నం, బండారు వెంకటరమణ, బండారు అల్లూరయ్య, ఏరువా మాలకొండయ్య, అంగిరేకుల నాగయ్య, తమ్మిశెట్టి భాగ్యలక్ష్మి, వేల్పుల శ్రీను, బాలకోటమ్మ తదితరులు కలిసి సుమారు30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరంతా మాట్లాడుతూ కందుల నారాయణరెడ్డి మంచి క్రమశిక్షణ, పట్టుదల, నియోజకవర్గం అభివృద్ధి కోసం అధికారం ఉన్న లేకపోయినా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో శంఖారావం పూరించి, ఎలాంటి పక్షపాత వైఖరి లేకుండా ప్రజలకు సమన్యాయం చేయగల వ్యక్తిని, ఆయన వెంట ఉండి 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరు సైనికుల పని చేస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి చరమ గీతం పాడి సుపరిపాలనను తెచ్చుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, టి.వెలుగొండ రెడ్డి, రావి బాషాపతి రెడ్డి, పి.గోపీనాథ్ చౌదరి, మంద వెంకటరెడ్డి, మేకల చిన్న అచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, కందుల విగ్నేష్ రెడ్డి, కుందూరు కాశిరెడ్డి, నంబుల లక్ష్మయ్య, బుడ్డపల్లి గ్రామ నాయకులు నంద్యాల కాశయ్య, వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారా మిలిటరీ దళాలతో రూట్ మార్చ్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ముందు జాగ్రత్త కొరకు గ్రామాలలో పారా మిలిటరీ దళాలతో రూట్ మార్చ్ కార్యక్రమం జరుగుమల్లి ఎస్సై వి.వెంకటేశ్వరరావు గురువారం జరుగుమల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడును ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రధానంగా గ్రామాలలో 144 సెక్షన్ అమల్లో ఉందని ఈ విషయాన్ని రూట్ మార్చ్ మైక్రో ద్వారా అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో ఎవరి ఓట్లను వాళ్లే స్వచ్ఛంగా ఓటు వేసుకోవాలి తప్ప వాటిపై అవకతవకలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు. ప్రస్తుతం కోడును ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరో సారి గుర్తు చేశారు. ప్రధానంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో గుంపులు గుంపులుగా సమయం దాటిన తర్వాత ప్రచారాలు చేయరాదని అటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు సహ కరించాల్సిందని ఎస్ఐ పేర్కొన్నారు.

# టీడీపీలో చేరిన పలువురు వైసీపీ నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: నిజాంపట్నం అమెజాన్ పల్లి పంచాయతీ కొమరవోలు,అమదాలపల్లి గ్రామాల నుంచి పలువురు వైసీపీ నాయకులు గురువారంనిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, టీడీపీ నిజాంపట్నం మండల అధ్యక్షులు ఓగిబోయిన వెంకట్ యాదవ్, పందరబోయిన కృష్ణ, మరక ముసలయ్య ల ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగాని సత్యప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వీరికి అనగాని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలో అముదాలపల్లి గ్రామాల నుంచి కన్నేటి వేణు, డి.ఫణికుమార్, నర్రా వెంకటేశ్వరరావు, నర్రా కోటయ్య స్వామి, నర్రా సునీల్, డి.మణిదేవ్, కె.శ్రీనివాసరావు, డి.శివకుమార్, ఎం.బాజీ బాబు, డి.కృష్ణం రాజు, యూ.మహేష్, కె.అమర్, ఎం.వెంకటేశ్వరరావు, పి.సాంబశివరావు, డి.సుబ్రహ్మణ్యం, ఎన్..ఫణి కుమార్, ఎం.స్వాములు, జి.ఎలీషా, కె.రాజేష్, డి.నాగరాజు, పి.సుబ్రహ్మణ్యం, కె.శంకర్ మరికొంత మంది తెలుగుదేశం పార్టీ లో చేరారు.

# తురుమెళ్ల గ్రామంలో డా.అఖిలేష్ ఎన్నికల ప్రచారము



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: అమృత లూరు మండలం,తురిమెళ్ల,గ్రామంలో మాజీమంత్రి, నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ నక్కా అఖిలేష్ అమృతలూరు మండలము,తురు మెళ్లగ్రామ తెలుగు దేశం పార్టీ,జనసేన నాయకులు తో కలసి ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ 6 పథకాలు ప్రచారంచేశారు. వేమూరు నియోజకవర్గం భావితరాల భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ,ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్య ంగా, సాహసోపేతంగా ఎదుర్కొంటున్న మన నాయ కుడు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు నాయ కత్వాన్ని బలపరిచే ప్రచార కార్యక్రమం ప్రారంభం లో భాగంగా ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన 2024-ఎన్నికల ప్రచార కార్యక్రమం గురువారం అమృత లూరు మండలం, తురుమెళ్ల గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని,బాబు సూపర్ 6 కరపత్రం అంద చేసి ప్రజలకు వివరించి,వారికి మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు తనయుడు డా. అఖిలేష్ అవగాహన కల్పించారు. బాబుషూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంను ఉమ్మడి తెలుగుదేశం-జనసేన పార్టీలు హామీగా ఇస్తున్న బాబు సూపర్ - 6 పథకాలలో భాగమైన మహాశక్తి పథకం ద్వారా 18 సం. పైబడిన ప్రతి స్త్రీకి "ఆడబిడ్డ నిధి" క్రింద నెలకు రూ 1500 లు వారి ఖాతాలో జమ చేయడం. "తల్లికి వందనం" పథకం క్రింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15 వేలు అందివ్వడంజరుగుతుందన్నారు. "దీపం" పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందివ్వడం "ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్టు లేని ప్రయాణం, యువగళం.ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి క్రింద నెలకు రూ 3 వేలు, అన్నదాత పథకం, అన్నదాత పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకి ఏడాదికి రూ 20 వేలు ఆర్థిక సాయం ఇంటింటికి నీరు, ఇంటింటికి మంచినీరు పథకం క్రింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, బి సి లకు రక్షణ చటం, బి సి లకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్నివి ధాలా అండగా నిలవడం, పూర్ టు రిచ్. పేదలను సంపన్నులను చేయడం,ఐదేళ్ల కాలంలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేయడం జరుగుతుం దన్నారు. ఉమ్మడి పార్టీ ల సూపర్ 6 కార్యక్రమం గురించి అందరిలో చర్చ జరిగే విధానంలో అదేవిధంగా సైకిల్ గుర్తుపై ఓటు వేసే విషయంలో ప్రజలకు చైతన్యం కలిగించే విధానంలో మనమందరం భాగస్వాములు కావాలన్నారు. రాబోయే ఎన్నికలలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ అభ్యర్థి గా పోటీచేయుచున్న నక్కా ఆనందబాబు గారిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ను వేసి మా నాన్న గారి ని గెలిపించవలసిందిగా కోరుచున్నా నన్నారు. ప్రచారానికి ముందుగా దేవాలయంలో, చర్చిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు,ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తురుమెళ్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, యువత, యువకులు,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత స్థానం పొందొచ్చు

చీరాల, మేజర్ న్యూస్: విద్య తోనే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని ప్రజా వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం అన్నారు. స్థానిక



లక్ష్మీపురంలో గురువారం ఐక్య క్రిస్టియన్ జేఏసీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు గుమ్మడి రత్నప్రకాష్‌తో కలిసి గుమ్మడి నాగేశ్వరరావు–వెంకటరత్నంల జ్ఞాపకార్థం విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు బహూకరించారు. ఈ సందర్భంగా గుమ్మడి ఏసురత్నం, గుమ్మడి రత్న ప్రకాష్‌లు మాట్లాడుతూ విద్య ద్వారా మానసిక ఎదుగుదల వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తజంటకు కరణం వెంకటేష్ ఆశీర్వచనాలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక పేరాల గోలి



సదాశివ రావు కళ్యాణ మండపంలో జరుగుతున్న తాండ్ర వెంకటేశ్వరరెడ్డి కుమారుడు వివాహ వేడుకకు కరణం వెంకటేష్‌బాబు గురువారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు నూతన వధూవరులైన దిలీప్‌రెడ్డి–శ్రావణిలకు అంక్షితలు వేసి తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, దామర్ల శివయ్య, గొర్రెముచ్చు సోని, గోలి శ్రీనివాసరావు, గోలి గిరి, మాచర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మెరైన్ కంపెనీలో నగదు స్వాధీనం

చీరాల, మేజర్ న్యూస్: రాయల్ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అక్రమంగా నిల్వ ఉంచితన నగదును డీఎస్పీ బేతపూడి ప్రసాద్ మరియు సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణలు స్వాధీనం చేసుకున్నారు. బాపట్ల సమీపంలో ఉన్న రాయల్ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అక్రమంగా నగదు నిల్వ ఉందని సమాచారం అందుకున్న డీఎస్పీ బేతపూడి ప్రసాద్‌తో పాటు సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఇతర పోలీస్ సిబ్బంది అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ బేతపూడి ప్రసాద్, నిమ్మగడ్డ సత్యనారాయణలు రూ.56లక్షల నగదును అక్రమంగా నిల్వ ఉందని గుర్తించి స్వాధీనం చేసుకుని, సీజ్ చేశారు.

## గ్రామాల్లో కవాతు నిర్వహించిన పోలీసులు

మర్రిపూడి, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో శాంతిబధ్రతలు పర్యవేక్షించేందుకు గురువారం మండలకేంద్రమైన మర్రిపూడి,చిమట,రామాయపాలెం గ్రామాల్లో సిఆర్పీఫ్ బలగాలతో కొండపి సిఐ పాండురంగారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సిహెచ్ శివబసవరాజు కవాతు



నిర్వహించారు.ఈ సంధర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు.గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సీతారామిరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# 201 మంది విద్యార్థులకు ఉచిత ఉపకరణాలకు ఎంపిక

అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రాథమికోన్నత పాఠశాల (సత్రం బడి) ఆవరణలో గురువారం జరిగిన వైద్య శిబిరం నందు 201 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉచిత ఉపకరణాలకు ఎంపికయ్యారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా సహిత విద్య బాపట్ల జిల్లా సమన్వయకర్త మట్ట జోత్స్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయం ఆదేశాల మేరకు నియోజకవర్గస్థాయిలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిర్ధారణ వైద్య పరీక్షల నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా 201 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించడం జరిగిందని వారికి త్వరలోనే ఉపకరణాలు అందజేస్తామని తెలియజేశారు.






ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు భవిత కేంద్రాలు ఒక వరం లాంటివని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు గంగాధర్ రావు, సుధాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు ఆడియాలజిస్ట్ నివేదిత, ఆప్టోమెట్రిస్ట్ లాస్య యాదవ్, సైకాలజిస్ట్ నాగ కోటేశ్వరరావు, ఫిజియోథెరపిస్ట్ చైతన్య, ఇందిరా ప్రియదర్శిని లు వైద్య నిర్ధారణ పరీక్షల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇట్టా రామారావు, ఐఈఆర్టీలు కొంగల శ్రీనివాస్, పాలపర్తి యోనా, ఉపాధ్యాయులు రమణారెడ్డి, బాబురావు, గంగాధర్, కొండయ్య, ఫిలిప్ రెడ్డి తదితరులున్నారు.

## బుర్రా మధుసూదన్ యాదవ్ ను గెలిపించండి

-బుర్రా వెంకట సాయి

లింగసముద్రం,మేజర్‌న్యూస్: వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను గెలిపించాలని యువ నాయకుడు బుర్రా వెంకట సాయి అన్నారు. మండలంలోని మాలకొండ రాయుని పాలెం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి తిరుగుతూ వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి



అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి గారికి అధిక మెజారిటీ గెలిపించాలనికోరారు. ఈ సందర్భంగా మాలకొండ రాయుని పాలెం గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి పార్టీ మండల అధ్యక్షుడు పి. తిరుపతి రెడ్డి,యంపిపి పెన్నా కృష్ణయ్య, సర్పంచి ఎంధోటి మాల్యాద్రి, వైయస్సార్ సిపి నేతలు రాచగర్ల మాలకొండయ్య, వంకాయలపాటి శ్రీను, పోతులూరయ్య,వంటేరు రామకృష్ణ,వంకా బ్రహ్మయ్య, పులిబోయిన మాలి, వంటేరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూజారిపై దాడిచేసిన వైకాపా నాయకుడిని కఠినంగా శిక్షించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: కాకినాడ శివాలయంలో పూజారిపై వైకాపా నాయకుడి గుండాగిరిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ, హింధూ బంధువులు పాల్గొన్నారు. భగవంతుడికి



భక్తులకు అనుసంధాన కర్త అయిన పూజారిపై కాకినాడ శివాలయం లో అమానుషం గా దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు పూజారులలో భయాందోళనలు కల్గిస్తాయని చెప్పారు. పూజరులు లోక హితం కోరేవారని, సర్వ జనుల సుఖం కోరేవారని అటువంటి బ్రాహ్మణ పూజరుల పై దాడిచేసిన వారికి తగిన శిక్ష వేయాలని కోరారు. అత్యల్పమైన పారితోషికముతో దుర్భర జీవితం గడుపుతున్న బ్రాహ్మణ కులస్తులను అవమానపరుస్తున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని కోరారు. సనాతన ధర్మ పరిరక్షణ లో భాగంగా అందరూ హిందువులు సమిష్టిగా ఇటువంటి చర్యలను ఖండించాలని కోరినారు.ఈ కార్యక్రమం లో రిటైర్డ్ తహసీల్దార్ కెఎస్ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డి. ఇ. ఇ. మంచిరాజు. మురళీ, జనార్ధన స్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు. బ్రహ్మానందం, హై కోర్టు లాయర్లు రావులకొల్లు.వెంకటేశ్వర్లు, మద్దాలి. జగదీష్,ధూళిపాళ్ళ. రామకృష్ణ, ఆర్. ఎం. పి. డాక్టర్ రాధాకృష్ణమాచర్యులు, పిన్నంరాజు. సురేష్, గాదిరాజు. నాగరాజు, మన్నేపల్లి. ప్రసాద్, గణపతిరాజు. వాసుదేవరావు పూజా రులు కోవూరు. మాధవరావు, పిన్నంరాజు. గోపి, అయ్యప్ప స్వామి దేవాలయం పూజారి పున్నమయ్య, పవన్, శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం పూజారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## జై భారత్ నేషనల్ పార్టీ కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా శివకుమార్

కందుకూరు,మేజర్‌న్యూస్: మాజీ సిబిఐ జేడీ లక్ష్మీ నారాయణ నూతనంగా స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా కందుకూరు పట్టణానికి చెందిన శివ కుమార్ పొడపాటి(చక్రి)ని విశాఖపట్నం జై భారత్ నేషనల్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు జేడీ లక్ష్మీనారాయణ మీదగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాజకీయాలలో మార్పు తీసుకురావడానికి జై భారత్ నేషనల్ పార్టీ పుట్టింది అని అన్నారు. జై భారత్ నేషనల్ పార్టీ ముఖ్యంగా యువతరానికి ప్రాధాన్యత ఇస్తూ యువతరాన్ని రాజకీయాలలో, రాష్ట్ర అభివృద్ధి లో వారి పాత్రను పోషించడానికి జై భారత్ నేషనల్ పార్టీ ప్రోత్సాహంఅందిస్తుందని తెలిపారు. శివ కుమార్ మాట్లాడుతూ జై భారత్ నేషనల్ పార్టీని, పార్టీ ఆశయాలని కందుకూరు నియోజకవర్గంలోని ప్రజలలోకి తీసుకొని వెళ్లి పార్టీ ఆశయ సాధనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు యువత తొట్టెంపూడి పృధ్వి, బెల్లం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావును కలిసిన మాచవరం యువత

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ టీడీపీ-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావును ఆయన కార్యాలయంలో గురువారం మండలంలోని మాచవరం గ్రామానికి చెదిన తెలుగు యువత



మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు చిరంజీవి రెడ్డి, సుబ్బారెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనజాక్షి హత్యకేసులో భర్తయే ముద్దాయి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలో ఈనెల 25వ తేదీ బ్యూటిషన్ వనజాక్షి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న ఆమె భర్త శివకృష్ణను అరెస్టు చేసినట్లు సిఐ నఫీజ్‌బాషా తెలిపారు. డిఎస్పీ కార్యాలయలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసును దర్యాప్తు చేసిన తరువాత భర్త



హత్యకుపాల్పడినట్లు గుర్తించామన్నారు. ముద్దాయిని కోర్టులోహాజరు పరచనున్నట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలోపట్టణ ఎస్సై పాల్గొన్నారు.

## కొత్తజంటకు ఎంఎం కొండయ్యా ఆశీర్వచనాలు

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఒంగోలు ఏవన్ కన్వెన్షన్ హాలులో గురువారం ప్రకాశం జిల్లా టిడిపి ప్రెసిడెంట్ డాక్టర్ నూక సాని బాలాజి కుమారుడు వివాహా వేడుక జరుగగా ఎంఎం కొండయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య నూతన వధూవరులైన శ్రీహర్ష-యోగశ్రీలకు అంక్షితలు వేసి, తన అమూల్య మైన ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నూకసాని బాలాజి బంధువులు పాల్గొన్నారు.



## నిశ్చితార్ధ వేడుకలో ఎంఎం కొండయ్యా

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య భువనగిరి గురునారాయణ ఇంట జరిగిన నిశ్చితార్ధ వేడుకకు



హాజరయ్యారు. మండల బీసీ సెల్ నాయకుడు భువనగిరి గురునారాయణ కుమార్తె నిశ్చితార్ధ వేడుక గురువారం నిర్వహించగా ఎంఎం కొండయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా వివాహం నిశ్చియమైన కాబోయే పెండ్లి కొడుకు, పెళ్లి కుమార్తెకు అంక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

## నేడు టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించనున్నట్లు టౌన్ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు తెలిపారు. దర్శి పట్టణం కురిచేడు రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిలుగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గోరంట్ల రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొంటారని తెలిపారు. వివిధ హెూదాలలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోరంట్ల

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, సుధా మాధురి దంపతులు ఆహ్వానం మేరకు ఒంగోలులోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న నూకసాని బాలాజీ కుమారుని వివాహ వేడుకల్లో దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గోరంట్ల రవికుమార్ పాల్గొన్నారు. నూతన వధూవరులు నూకసాని హర్ష, యోగశ్రీలను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**- టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం కుటుంబ సభ్యులకు పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు తెలియపరిచారు. 42 ఏళ్ల తెలుగుదేశం 22 ఏళ్ల అధికారం, 19 ఏళ్ల ప్రతిపక్ష బాధ్యత, నాడు అన్న నాయకత్వం అయినా నేడు చంద్రబాబు నాయకత్వం అయినా గెలిచినప్పుడు విర్రవీగలేదు. ఓడినప్పుడు కుంగిపోలేదు. ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల, సమాజం పట్ల, వ్యవస్థల పట్ల అదే గౌరవం, అదే నిబద్ధత, అదే చిత్తశుద్ధి. 42 సంవత్సరాల నుంచి ఎంత మంది ఈ జెండా కింద బతుకోతున్నారో, ఎంత మంది దారులు మార్చిందో, హాట్సాఫ్ నా పసుపు జెండా, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నందమూరి అభిమానులకు, 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.



## 31న చంద్రబాబు నాయుడు బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ**





బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి బాపట్ల నియోజక వర్గ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పూల మాలలు వేశారు. అనంతరం బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో గురువారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో జరిగిన మీడియా, పాత్రికేయుల సమావేశంలో బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తాను రెండు లక్షల మెజారిటీతో గెలుపొందనున్నట్లు చెప్పారు. అలాగే బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో గల ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగిస్తారని ఆయన అన్నారు. దేశంలో ప్రధానిగా మోడీనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడటమే ఎన్‌డిఎ ప్రధాన లక్ష్యం అని కృష్ణ ప్రసాద్ అన్నారు.అనంతరం బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ అభివృద్ధే ధ్యే యంగా, సంక్షేమ పాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలకోసం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసిపని చేస్తున్నాయన్నారు. ఈ సంద ర్భంగా ఈనెల 31వ తేదీ ఆదివారం జరగబోయే చంద్రబాబు నాయుడు రోడ్ షోను జయప్రదం చేయాలని కూటమి పార్టీల శ్రేణులకు, నాయ కులకు ఆయన పిలుపు నిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ మాట్లా డుతూ ఎన్‌డిఎ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టీడీపీ, జనసేన బీజేపీ పార్టీలు పని చేస్తా యన్నారు. ఇంతటి అరాచకపాలనను గతంలో తానెన్నడూ చూడలేదని జగన్ రెడ్డి పాలనపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాడికొండ దయాబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయ ప్రకాష్ నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సెలగల రాజశేఖర్ బాబు, బాపట్ల టీడీపీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీను, బాపట్ల పట్టణ టీడీపి ప్రధాన కార్యదర్శి విన్న కోట వీరయ్య నాయుడు, బాపట్ల పట్టణ నాయకులు షేక్ కరిముల్లా, బాపట్ల జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ దాసరి యేసు బాబు, పిట్టలవాని పాలెం జనసేన మండల ప్రెసిడెంట్ హుస్సేన్ బేగ్ (దాదా) బీజేపీ బాపట్ల పట్టణ అధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, పిట్టలవాని పాలెం బీజేపీ మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస రాజు, కర్లపాలెం బీజేపీ మండల అధ్యక్షులు సాంబ శివా రెడ్డి, బాపట్ల బీజేపీ రూరల్ అధ్యక్షులు కొమ్మినేని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రశాంత వాతావరణం అవసరం

**గ్రామాలలో సాయుధ బలగాలతో కవాతు**

అద్దంకి, మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపటమే లక్ష్యంగా సాయుధ బలగాలతో కవాతు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్



జిందాల్ ఆదేశాల మేరకు అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలవరం ఉప్పలపాడు వెంపరాల చక్రాయపాలెం గ్రామాలలో పట్టణ సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు స్థానిక పోలీసు అధికారులు సిబ్బంది కలిసి కవాతు నిర్వహించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నామనే భరోసా ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిఐ కృష్ణయ్య వెల్లడించారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా ఎవరి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకొనుటకు తాము ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటామని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని, ప్రతి పౌరుడు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు.

## అక్రమ మద్యం పట్టివేత

పొదిలి,మేజర్‌న్యూస్: మండలంలోని దొనకొండ అడ్డరోడ్డులోని వైభవ్ గార్డెన్ రెస్టారెంట్ వద్ద బండారు బాలమోహన్ వ్యక్తి నుండి 8 బీరు బాటిళ్ళు,



మ్యాన్సన్‌హౌస్ 2,8పిఎం 1 పుల్ బాటిల్‌ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి కోటయ్య తెలిపారు. హోటళ్ళు,రెస్టారెంట్లు,బడ్డీ దుఖాణాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు చేయడం నేరమన్నారు. ఎక్కడైనా అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతుంటే తమ శాఖకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు ఆయన వెంట సిబ్బంది వీర్రాజు ఉన్నారు.

## శ్రీరాముల గుడి ప్రతిష్ఠలో బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో శ్రీరాముల వారి గుడి ప్రతిష్ట కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, రాష్ట్ర సెక్రటరీ, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల సెక్రటరీ నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నలబోతు శ్రీనివాసరావు, కుంచాల అంకరాజు, నువ్వలా మీరయ్య, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, బెజవాడ మురళి, నల్లూరి గోపి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టర్ వెంకటేశ్వరప్రసాద్‌కు నివాళి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు డాక్టర్ పోలవరపు వెంకటేశ్వప్రసాద్‌కు ఘన నివాళి అర్పించారు. స్థానిక సరస్వతీ నర్సింగ్ హోం అధినేత అయిన పోలవరపు



వెంకటేశ్వర ప్రసాద్ దశదిన కర్మ గురువారం నిర్వహించగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు వెంకటేశ్వర ప్రసాద్‌కు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాస రావు, గవిని శ్రీనివాసరావు, బొడ్డు సుబ్బారావు, బొనిగల జైసన్‌బాబు, ఆవుల అశోక్, బండికళ్ళ నరేష్, కట్టా చంద్ర, గుంటూరు మాధవరావు, నర్రా బ్రహ్మయ్య, కోటి రవి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను కూటమికి తాకట్టు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: దళితు మాదిగల ఓట్లను కొల్లగొట్టడానికే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ కూటమితో జత కలిశారు అంతే కానీ జాతిపై గౌరవంతో కాదని యర్రగొండపాలెం నియోజక వర్గ వైఎస్సార్సీపీ దళిత మాదిగ జాతి నాయకులు అన్నారు. యర్రగొండపాలెంలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో అలాగే యర్రగొండపాలెం నియోజకవర్గంలో కూటమి పార్టీకి వత్తాసు పలికే ఎమ్మార్పీఎస్ నాయకులకు అక్కడ మోడీ బాబు పవన్ యర్రగొండపాలెంలో ఎరిక్షన్ బాబు కీర్తిస్తూ క్షీరాభిషేకాలు చేస్తున్నారని విమర్శించారు. మోడీ బాబు పవన్‌లకు దళితులపై ప్రేమ ఉన్నట్లు భావించి అల్ప సంతోషులుగా వారిని ఆకాశానికి ఎత్తుతున్నారని అన్నారు. కానీ వారి వైఖరి వల్లనే దళితులు తీవ్రంగా నష్టపోతున్నారని అందరూ గుర్తించాలన్నారు. దేశానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పనికిరాదని, కొత్త రాజ్యాంగానికి ఆయన పిలుపునిచ్చిన విషయం దళితులు మరిచిపోవద్దని అన్నారు. అంతేగాక తాను కొత్త రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నట్లు మళ్లీ కూడా ప్రకటించారని వారు అన్నారు. సామాజిక న్యాయం కోరుకునే వారికి రాజ్యాంగమే ముఖ్యమని, పేరు కాదని అన్నారు. వర్గీకరణ చేస్తాము అనగానే మోడీకి చంద్రబాబుకి ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకాలు చేస్తున్నారని రాజ్యాంగాన్నే మారుస్తామంటున్న వారి వైఖరిపట్ల ఎందుకు మౌనంగా ఉంటున్నారో జవాబు చెప్పాలని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలోనూ యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఎనభై శాతం మంది మాదిగలు వైఎస్సార్సీపీ కే మద్దతుగా నిలిచారని వారు తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనేది మాదిగ జాతి ప్రయోజనాల కోసం స్థాపించబడిన ఉద్యమ సంఘం అని కాని కొంత మంది ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులని చెప్పుకుంటూ జాతిని అడ్డం పెట్టుకొని వారి స్వలాభాలకు వాడుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులపై వైఎస్సార్సీపీ మాదిగ నాయకులు మండిపడ్డారు.

# మరుగుదొడ్లు లేక ప్రజలు ఇక్కట్లు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి ప్రతిరోజు వివిధ గ్రామాల నుండి ప్రజలు వస్తారని, వారికి కనీస సౌకర్యాలైన మూత్రశాలలు, టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎక్కడ పడితే అక్కడే మూత్ర విసర్జన చేస్తూ అపరిశుభ్రతకు పాల్పడుతున్నారు. మరుగుదొడ్లు ఎక్కడ కాన రాకపోవడంతో సామాన్య ప్రజలు తమ అవసరాలను బస్ స్టాప్‌లు, పొట్టిశ్రీరాములు పార్క్, బ్రాహ్మంగారి గుడి ఎదురు, ఎస్సి హాస్టల్ ఎదురు ఫుట్పాతుల మీద మూత్రవిసర్జన చేస్తూ కంపుమయం చేస్తున్నారు, స్వచ్ఛ భారత్ అనే నినాదం పేరుకే తప్ప స్వచ్ఛత తర్లుపాడులో కనిపించడం లేదు ఇకనైన పంచాయితీ సిబ్బంది సంబంధిత అధికారులు చొరవ చూపించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన మధుసూదన్ యాదవ్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం మండలంలో ఎన్నికల ప్రచారం చేశారు. మండలంలోని చాకిచర్లలో ప్రారంభించి పెద్ద



పట్టపుపాలెం, రామాయపట్నం, చాగొల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని బుర్రా ప్రజలను కోరారు. అలాగే కందుకూరు నియోజకవర్గంలో తనను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం అయితేనే అభివృద్ధి

## -వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి అన్నా





కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : నిజాయితీగా పనిచేసి హామీలన్నింటినీ నెరవేర్చిన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు సీఎం గా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్కాపురం నియోజకవర్గ వైకాపా అభ్యర్థి, ఎమ్మెల్యే అన్న రాంబాబు అన్నారు. గురువారం గనివానిపాడు వాగు మడుగు, రెగడపల్లి, అంబాపురం, చింతగుంట్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గనివానిపాడులోని బ్రహ్మం గారి ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందాన్నారు.

నిజాయితీగా సేవా చేస్తానని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఎం మురళి కృష్ణ, జడ్పీటీసీ ఏ ఏడుకొండలు, వై కా పా మండలకన్వీనర్ ఎం శంకర రెడ్డి, మండల నాయకులు ఉడుముల గురవారెడ్డి,ఎస్ పెద్ద వెంకట రెడ్డి, ఎస్సి సెల్ నాయకులు సిరుగురి కోటేశ్వరరావు, సర్పంచులు పాలూరి లక్ష్మి వెంకటేశ్వర్లు, బూదాల జోషప్ కమలాకర్, యు ప్రసాద్ రెడ్డి, ఎంపి టీ సి చెన్నబోయిన కృష్ణవేణి శివకోటయ్య, నాయకులు ఎం కాసయ్య, వెంకట సుబ్బయ్య, బి బాలయ్య, పాతకోట శ్రీనివాస రెడ్డి,,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండిపెండెంట్ అభ్యర్థిగా రైతు బిడ్డ భాగ్యలక్ష్మి ప్రచారం ప్రారంభం



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇటీవల కాలం నందు మార్కాపురం పట్టణంలో ఫ్లెక్సీలతో ప్రశ్నార్థకంగా ఉన్న రైతుబిడ్డ రావెళ్ల భాగ్యలక్ష్మి ఎట్టకేలకు స్వతంత్ర అభ్యర్థిగా మార్కాపురం నియోజక వర్గంలో బరిలోకి దిగనుంది. ముందుగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. మంది, మార్బలం, హట్టహాసాలు లేకుండా గడపగడపను తిరుగుతానని భాగ్యలక్ష్మి వెల్లడించారు. ప్రభుత్వ నియమాలు పాటిస్తూ ప్రచారం నిర్వహిస్తానని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహించి తన సత్తా చాటుకుంటానని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయాలలో రైతు బిడ్డ భాగ్యలక్ష్మి ఎంతవరకు బరిలో ఉంటుందనే విషయాన్ని మనం వేచి చూడాల్సిందే.

# ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన

## - ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## - సిఐ ఆవుల వెంకటేశ్వర్లు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని పెద్ద యాచవరం, మొద్దులపల్లి గ్రామాలలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నాయక్, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ ఆవుల వెంకటేశ్వర్లు గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో గ్రామంలో ఎటువంటి గొడవలు తగాదాలు



లేకుండా ఎవరి ఓటు హక్కును వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎటువంటి తగాదాలు, సమస్యలు తలెత్తిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పేకాట, బెట్టింగులకు పాల్పడితే వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కలసి మెలసి ఎన్నికలు సజావుగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం మొదలపల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూత్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వెంకటేశ్వర్ నాయక్, పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

## - దామచర్ల సత్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొండెపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల సత్య తెలిపారు. గురువారం మండల పరిధిలోని పాకల, ఊళ్ళపాలెం, బింగినపల్లి, మూలగుంటపాడు గ్రామాల్లో మన గ్రామానికి మన సత్యన్నా



కార్యక్రమం ద్వారా ఆత్మీయ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడిందని, వైసీపీ అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు దగాపడ్డారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకార కుటుంబాలకు ఒరిగిందేమీ లేదని తెలుగుదేశం హయాంలో మత్స్యకార కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు



ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సత్య నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కొండపి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా మూడవసారి డోల బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ముద్ర చెరగనిదని అన్నారు. యువత ఉపాధి అవకాశాలు కలగాలన్న, మహిళలు స్వచ్ఛందంగా ఎదగాలన్న, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై దాడులు ఆగాలన్న, రాష్ట్రంలో పరిశ్రమలు రావాలన్నా, నిత్యవసర ధరలు అదుపులో ఉండాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామిని ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, సందాని బాషా, మించల బ్రహ్మయ్య, సన్నిబోయిన మాలకొండయ్య , పూడి రోసిరెడ్డి, చంటి, బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, చైతన్యతోపాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# లైసెన్స్ ఆయుధాలను తిరిగి డిపాజిట్ చేయించాలి

**కొత్తగా ఎలాంటి లైసెన్స్‌లు మంజూరు చేయరాదు**

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున లైసెన్సులు కలిగిన ఆయుధాలను తిరిగి డిపాజిట్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. కొత్తగా ఎలాంటి లైసెన్సులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లైసెన్సుడ్ ఆయుధాల డిపాజిట్, లైసెన్సు లేని ఆయుధాలు, ఇతర పేలుడు పదార్థాల స్వాధీనం, వాటి రవాణాను అడ్డుకోవడం, తదితర అంశాలపైన జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి, ఏ.ఎస్.పి కె. నాగేశ్వరరావు, డిఆర్‌ఓ ఆర్. శ్రీలత, జిల్లా జైలు సూపరింటెండెంట్ వరుణా రెడ్డి, ఇతర అధికారులతో కలిసి ఆయన గురువారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యక్తిగత లైసెన్స్ ఆయుధాలను అందరూ తిరిగి డిపాజిట్ చేసేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లైసెన్సుల జారీ, ఆయుధాల రకాలకు సంబంధించిన వివరాలతో కూడిన రిజిస్టర్‌లను పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ అధికారుల మధ్య కామన్ డేటా ఉండాలని ఆయన సూచించారు. లైసెన్సుదారులు చనిపోతే వారి వద్ద ఉన్న ఆయుధాల స్థితిగతులు, రాజకీయ నేపథ్యమున్న ఖైదీలు జైలులో నుంచి ప్రతివారం కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కాల్ డేటా వివరాలపైన ప్రత్యేకదృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శాంతియుత ఎన్నికల నిర్వహణ పైన ఇలాంటి ఖైదీలు ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ఎస్పీ స్పందిస్తూ లైసెన్స్‌దారులు తమ ఆయుధాలను డిపాజిట్ చేసేలా ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే చర్యలు సుకున్నామన్నారు. ప్రతి లైసెన్స్ ఆయుధం పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు చెప్పారు. గుర్తింపు లేని ఆయుధాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఇలాంటివి రవాణా జరగకుండా నిఘా పెట్టామని తెలిపారు. జైలులోని ఖైదీల నేరచరిత్ర, రాజకీయ నేపథ్యవివరాలను కూడా సంబంధిత అధికారుల ద్వారా తీసుకుని అలాంటి ఖైదీల అను చరుల కదలికలను గమనిస్తున్నామన్నారు. శాంతిభద్రత లకు ఎలాంటి విఘాతం కలగకుండా పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.

# దామచర్ల కుటుంబానికి అపూర్వ స్పందన

**గుండాయిపాలెంలో 'నారీ కోసం నాగ సత్యలతమ్మ'కు ప్రజలు బ్రహ్మారధం**

**కుమార్తెలతో ఇంటింటా పర్యటించిన నాగ సత్యలత**

**దామచర్ల గెలుపుతోనే ఒంగోలు అభివృద్ధికి మలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో గుండాయిపాలెంలో 'నారీ కోసం నాగ సత్యలతమ్మ' కార్యక్రమాన్ని నిర్వహించారు. దామచర్ల నాగ సత్యలతో పాటు వారి కుమార్తెలు ఇంటింటా పర్యటించారు. దామచర్ల కుటుంబానికి ప్రజలు నుండి అపూర్వ స్పందన లభించింది. ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామస్తులు స్వాగతం పలికారు. టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. దామచర్ల గెలుపుకు ఒంగోలు అభివృద్ధికి మలుపు అని సూచించారు. ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేసి దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరు కూడా ఆలోచించి నిర్ణయం తీసుకొని మీ ఓటు హక్కు నియోగించవలసిందిగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# దామచర్లతోనే ఒంగోలు అభివృద్ధి సాధ్యం

**29వ డివిజన్‌లో పెద్దిశెట్టి బృందం ప్రచారం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దామచర్లతోనే ఒంగోలు అభివృద్ధి సాధ్యమని, సైకిల్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని టిడిపి 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మిల ప్రజలకు కోరారు. గురువారం 29వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. రాజాపానగల్ రోడ్డు 6,7 లైన్లులో కరపత్రాలను అందజేసి దామచర్ల హాయంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మేకల నరసింహారావు, ముత్యాలు నాగేశ్వరావు, ఎడ్లూరినాగేశ్వరావు, పోతంశెట్టి దుర్గాప్రసాద్, గుంజి విజయలక్ష్మి,ఆటో మస్తాన్,డీలక్స్ మస్తాన్,సయ్యద్ రబ్బాని, షేక్ సుభాని, అయినాబత్తిన వెంకటేష్, కండ్లగుంట మస్తాన్, దేవరకొండ నవీన్, తెలుగుదేశం పార్టీ మహిళలు, 29వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పాద సాయి, జనసేన పార్టీ నగర కార్యదర్శి దాలా మహేష్, జనసేన పార్టీ నాయకులు సింగరాజు తేజ పాల్గొన్నారు.





# టిడిపికి అండగా నివాలి

**మళ్లీ చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం**

**28వ డివిజన్‌లో పర్యటించిన కూటమి అభ్యర్థి దామచర్ల, షేక్ రియాజ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: టిడిపికి అండగా నిలవాలి, మళ్లీ చంద్రన్నను ముఖ్యమంత్రి చేసుకుందామని కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ప్రజలకు కోరారు. ఒంగోలు నగరంలోని 28వ డివిజన్ పరిధిలోని గొడుగుపాలెంలో నిర్వహించారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌తో పాటు జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ లు ఇంటింటా పర్యటించారు. మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేశారు. తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రన్నతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, పి.వెంకటేశ్వర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కత్తుల శివశంకర్, కే.కుసుమ కుమారి, సాక్షి సుజాత, కొల్లిపల్లి సురేష్, లంకా ప్రసన్న, మారుతీ వినయ్ కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలారా మేల్కోండి, ఒక్కసారి ఆలోచించండి

**సైకిల్ గుర్తుపై ఓటు వేయండి**

**తెలుగు దేశాన్ని గెలిపించండి: బి.ఎన్.విజయ్‌కుమార్**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని ఇనమనమెళ్ళూరు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో రెండో రోజు బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు 2024 ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి కందుకూరి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలారా మేల్కోండి, ఒకసారి ఆలోచించండి ఎన్నికల నెల ముందు కూడా విద్యుత్ అదనపులోడు వసూళ్ల పేరుతో వైసిపి పన్నుల ప్రభుత్వం మధ్యతరగతి, పేదల వద్ద అదనపు వసూళ్లకు రంగం సిద్ధం చేశారు. ఏప్రిల్ బిల్ నుండి అదనపు వసూళ్లకు రంగం సిద్ధం అయింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కిలో వాట్‌కి రూ.500లు కట్టించుకునే వారు, ప్రజలందరికీ తెలియజేసి స్వచ్ఛందంగా అవసరమైన వారు మాత్రమే కట్టుకునేవారు, కానీ ఈ పన్నుల రాజా ప్రభుత్వం ఒక కిలో వాట్‌కి 2000 రూపాయలు వసూలు చేస్తూ, విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఒక్కరి దగ్గర వసువులకు ఆదేశాలతో నడ్డి విరుస్తున్నారని వైయస్సార్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈసందర్భంగా జయంత్‌బాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి, ప్రజల సొమ్ము కొల్లగొట్టి, రాష్ట్ర అభివృద్ధిని 30సంవత్సరాలు వెనక్కి నెట్టి, ఈరాష్ట్రాన్ని నియంతలాగా పరిపాలిస్తున్న, అరాచకాలు సృష్టిస్తున్న, రాష్టానికి రాజధాని లేకుండా, గ్రానైట్, ఆక్వా రంగాలను సర్వ నాశనం చేసి ఆ రంగాల మీద ఆధారపడి జీవించే ఎందరో అభాగ్యుల కడుపు కొట్టి ఆనందిస్తున్న ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి కందుకూరి బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ శ్రేణులకు ఇచ్చిన సూచన ప్రకారం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల ఉమ్మడినాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ ఏక తాటిపై నిలిచి ఏకాభిప్రాయంతో సంతనూతలపాడు నియోజకవర్గ ఉమ్మడి శాసనసభఅభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్‌ని తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను, ఉమ్మడి గ్రామ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు. మండలపార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఆడక స్వాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు నైనాల భావన్నారాయణ, యూనిట్ ఇంచార్జి దొప్పా శేషయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ మందపల్లి శ్రీను, బూత్ ఇన్చార్జిస్ దొప్పా సుబ్బారావు, భీమవరపు శ్రీనివాసరావు, ఉప్పుగుండూరి వీరాంజనేయులు, గంగవరపు ప్రసన్న కుమార్, గంగోలు శ్రీను, గంగవరపు జోసఫ్, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు గుద్దేటి సురేష్ బాబు, మాదాసు ఉమామహేశ్వర రావు, నైనాల మురళీ కృష్ణ, వెంకంశెట్టి అనిల్ ,సింగంశెట్టి హరికృష్ణ, రామిశెట్టి ప్రసాదరావు, గ్రామస్థులు, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా మణులు పాల్గొన్నారు.



**సింగరాయకొండ మండలం బింగినపల్లిలో 10 కుటుంబాలు దామచర్ల సత్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు**



## విగ్రహ ప్రతిష్టలో కరణం బలరాం, వెంకటేష్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పాపాయపాలెం గ్రామంలో శ్రీ శీతలాంబ శ్రీ పోలేరమ్మ తల్లి, అభయాంజనేయస్వామివార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరైన చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, మండల ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, పులి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, గవిని రమేష్, గవిని వెంకట్రావు, పులి బుజ్జి, గవిని వేణు, ఆవుల అశోక్, మద్దిన రాంబాబు, కోటి రవి, భక్తులు, ఆలయ నిర్మాణ కమిటీ, గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.



## కేఎస్ పల్లెలో ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అభ్యర్థి కెపి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణంశెట్టిపల్లెలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమాశానికి గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షులు కడప లక్ష్మి వంశీధర్ రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ రఫీ, సర్పంచ్ ఎలిజిబెత్, ఎంపిటిసి 1 నరాల వెంకటసుబ్బమ్మ, ఎంపీటీసీ 2 ఇట్లా జ్యోతి, మెప్మా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఓబుల్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంపద సృష్టించాలంటే బాబు గెలవాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయితీలో గల అగ్రహారం కొత్తూరు గ్రామంలో కనిగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం, శంఖారావం-సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ క్యాలెండర్ పంపిణీ చేస్తూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమని ప్రజలకు వివరించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం నాయకులు ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, దోసపాటి బ్రహ్మంగౌడ్, మువ్వా రంగసాయి యాదవ్, గాయం రామిరెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, కూడలి దశరథ, పగడాల శ్రీరాములు రెడ్డి సుమిత్ర తిరుపతిరెడ్డి, పోతురాజు వీరా బ్రహ్మం, పెంచికల రామకృష్ణ, కూరాకు బాల నారాయణ, సూరిశెట్టి శివ,చలికినీడి రాజేష్, బేతం ఏ స్కేల్, నాగూరి కోటయ్య, జట్టబోయిన వెంకటేశ్వర్లు, బుర్రి చిన్న గురవయ్య, ఎనోష్, షేక్ కాసిం వలి, ప్రభయ్య, వీ..లక్ష్మయ్య, డీలర్ వెంకటేశ్వర్లు, పులిమి హరి, ఉమ్మనపల్లిగ్రామ పార్టీ అధ్యక్షులు వెలనాటి చిన్న కోటయ్య, వెలనాటి బలరాం, కొదముల తిమోతి, కుమ్మరి తిరపతయ్య, సురగాని నాగేష్, సలికినీడి రాజేష్, కాటేపల్లి చిన్న ఆవులయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట రావు, బత్తుల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సమయంలో గొడవలు వద్దు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాలలో చిన్న చిన్న విషయాలకు గొడవ పడి తమ జీవితాలతో పాటు కుటుంబాలని



కూడ నాశనం చేసుకోవద్దని ఎస్ఐ ఆంజనేయులు కోరారు. మండలం పోలవరంలో గురువారం ఎస్ఐ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున గ్రామాలలో నిర్వహించే అనుమతి తప్పని సరి అని ఎస్ఐ కోరారు. ప్రలోబాలకు ఓటర్లు గురి చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన సమాచారం ఎస్ఐ ఇవ్వాలని కోరారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి : డాక్టర్ దద్దాల

### - కూటగుండ్ల గ్రామంలో ఇంటింటికి వైయస్సార్





హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటాగుండ్ల గ్రామంలో గురువారం సాయంత్రం మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్నను మరల సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కనిగిరి నియోజవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం నవరత్నాల పథకాలను తీసుకువచ్చి కుల మత ప్రాంతం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మరొకసారి అవకాశం ఇస్తే మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించవలసిందిగా కోరడమైనది. ఒకసారి కనిగిరిలో నాకు అవకాశం ఇస్తే కనిగిరిని కనక పట్టణంలో చేస్తానని అన్నారు అలాగే ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు, ఓటు వేసి గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే వైసీపీని గెలిపించాలన్నారు. సీఎం జగన్ చేసిన మేలులను చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి, సర్పంచ్ గాలం రామకృష్ణ, యక్కంటి శ్రీనివాస్ రెడ్డి, భవనం కృష్ణారెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, దేవిరెడ్డి వెంకటరెడ్డి, దేవిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, గాయం వెంకట రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గురు ప్రసాద్, కాటంరాజు, మద్ది తిరుపతయ్య, కటికల వెంకటరత్నం,నాలి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి నారాయణస్వామి, వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, గొబ్బిల్ల శ్రీను, నాగార్జున రెడ్డి, మోహన్ రెడ్డి, జీవన్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు కొల్లి అంకబాబును పరామర్శించిన దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మీడియాలో వివిధ దినపత్రికలలో సీనియర్ పాత్రికేయులుగా సుమారు 50 సంవత్సరాలు సీనియర్ జర్నలిస్టుగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సేవలందించిన సీనియర్ పాత్రికేయులు కనిగిరి ప్రాంతం సి.ఎస్.పురం గ్రామానికి చెందిన కొల్లి అంకబాబు అందరికీ సుపరిచితులు. ప్రమాదవశాత్తు ఇటీవల కాలికి గాయమైన అంకబాబును అంకబాబు అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ గురువారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో ఎంతోమందికి మార్గదర్శకంగా సేవలందించి తీర్చిదిద్దారు. సమాచారం తెలుసుకున్న వివిధ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంకబాబును పరామర్శించిన వారిలో ఉన్నారు.



## గ్రంథాలయం తనిఖీ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గురువారం వార్షిక తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గ్రంథాలయ వాతావరణం, రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చెస్ వసూలుకై, సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని సూచించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఏ.ప్రసాద్, సామాజిక సేవ కార్యకర్త తెలగతోటి శామ్యూల్ పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను జెసి పరిశీలన

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామాలలోనీ పోలింగ్ స్టేషన్లను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ గురువారం పరిశీలించారు. దొడ్డవరం, పెద్దకొత్తపల్లి, లింగంగుంట, మద్దిపాడులో గల పోలింగ్ స్టేషన్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా చెక్ పోస్టులను తనిఖీ చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు. జెసి వెంట తాహసిల్దార్ అనురాధ, ఎండిఓ శ్రీహరి, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.



## మారం రెడ్డి వారి వివాహ వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిది .లోని సీతారాంపురం గ్రామంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు కందుల వెంకట సుబ్బారెడ్డి మనవరాలు, మారం రెడ్డి పరమేశ్వర్ రెడ్డి కుమార్తె దివ్య వివాహ వేడుకల్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మండల తెలుగుదేశం నాయకులు కుందూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పగడాల శ్రీరాములు రెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి తదితర తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొని పెండ్లి కుమార్తెను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగినది. అనంతరం ఒంగోలు ఏ వన్ ఫంక్షన్ హాల్‌లో పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ కుమారుని వాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### - డి.ఎస్.పి ఎం.కిషోర్ కుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒంగోలు డి.ఎస్.పి ఎం కిషోర్ కుమార్ సూచించారు. గురువారం అమ్మనబ్రోలు, రాపర్ల, మాచవరం, కనపర్తి, నాగులుప్పలపాడు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను డి.ఎస్.పి కిషోర్ కుమార్ తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావుతో కలసి పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డిఎస్పి కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రజలు



ఎన్నికల నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా సోదరభావంతో మెలగాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేలా అందరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు రక్షణ, భద్రత కలిగించడమే పోలీసుల ముఖ్య ధ్యేయమని, ముఖ్యంగా ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని డిఎస్పి కిషోర్ బాబు హెచ్చరించారు. అనంతరం నాగులుప్పలపాడులోని ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన వాహన తనిఖీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో నాగులుప్పలపాడు ఎస్సై బ్రహ్మనాయుడు, రెవెన్యూ, పోలీస్, అధికారులు పాల్గొన్నారు.